జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 162 విశాఖపట్నం | శనివారం 26 ఫిబ్రవరి 2022 | 8 పేజీలు | వెల : 5.00




## ఉక్రెయిన్‌పై రష్యా రెండో రోజూ భీకర యుద్ధం..

కీవ్ : ఉక్రెయిన్‌పై రెండో రోజూ రష్యా భీకర యుద్ధం చేస్తోంది. ఉక్రెయిన్ రాజధాని నగరం కీవ్ సహా ప్రధాన నగరాలపై గురువారం ఉదయం ప్రారంభమైన భీకర దాడుల్లో ఇప్పటి వరకు దాదాపు 137 మంది ఉక్రెయినియన్లు ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా. భూ, ఆకాశ, సముద్ర మార్గాల్లో ఈ దాడులు జరుగుతున్నాయి. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత యూరోపులో ఏర్పడిన భారీ సంక్షోభాల్లో ఇదొకటి. నిన్నటి నుంచీ రష్యా భీకర యుద్ధంతో ఉక్రెయిన్ చిగురుటాకులా వణికిపోతోంది. యుద్ధం విషయంలో వెనక్కి తగ్గేదే లేదని రష్యా అధ్యక్షుడు పుతిన్ ఛాలెంజ్ చేసి మరీ చెబుతుండగా.. ఉక్రెయిన్‌ను ఒంటరిగా వదిలేశారని.. ప్రపంచం పట్టించుకోవట్లేదని అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్‌స్కీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాగా.. రష్యా జరుపుతున్న దాడుల్లో జరుగుతున్న విధ్వంసాలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను సామాజిక మాధ్యమాల్లో చూసిన ప్రపంచం తల్లడిల్లిపోతోంది. ప్రపంచ దేశాల నేతలు ఆందోళన వ్యక్తం చేస్తూ, సంయమనం పాటించాలని రష్యాను కోరుతున్నారు. కీవ్‌లో యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ రష్యాలోని సుమారు 51 నగరాల్లో నిరసన ప్రదర్శనలు నిర్వహించిన దాదాపు 1,700 మంది రష్యన్లను పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం ఉదయం సెంట్రల్ కీవ్‌లో రెండు భారీ పేలుళ్ళు వినిపించాయి. రష్యన్ సేనలు కీవ్‌ను సమీపిస్తున్నాయి. అయితే ఉక్రెయిన్ సైన్యం ఫేస్‌బుక్ పేజీలో తెలిపిన వివరాల ప్రకారం, కీవ్‌లో సాధారణ ప్రజలు నివసించే ప్రాంతాలపై రష్యా దాడులు చేస్తోంది. రష్యాకు రెండు భయానక బహుమతులను ఇచ్చామని ఉక్రెయిన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ తెలిపింది.



## చర్చలకు సిద్ధం

### రష్యా సంచలన నిర్ణయం

మాస్కో: ఉక్రెయిన్‌తో భీకర యుద్ధం ప్రారంభించిన రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్, ప్రపంచ దేశాలు ఎన్ని అభ్యంతరాలు చెప్పినా వినకుండా దండయాత్రం కొనసాగి స్తూ వస్తున్నారు. యూరోపియన్ యూనియన్ ఆంక్షల వర్షం కురిపించిన పెడచెవిన పెట్టారు. పైగా ఈ విషయంలో జోక్యం చేసుకుంటే మర్యాదగా ఉండదని, తాను ఎంతకైనా తెగిస్తానని గురువారం హెచ్చరికలు సైతం చేశారు. అయితే శుక్రవారం సాయంత్రం చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో మాట్లాడిన తర్వాత ఒక్కసారిగా మనసు మార్చుకున్నా రు. నిజంగానే చైనా అధ్యక్షుడి ప్రభావమో, లేదంటే మరింకేదైనా కారణం ఉందో తెలియదు కానీ.. ఉక్రెయిన్‌తో చర్చలు జరిపేందుకు సిద్ధమని పుతిన్ ప్రకటించారు. ఇరు దేశాలకు సరిహద్దు దేశమైన బెలారస్ రాజధాని మిన్స్‌కు చర్చల కోసం ఎన్నున్నారు. మిన్స్‌కు తమ ప్రతినిధులను పంపించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు పుతిన్ కార్యాలయ అధికార ప్రతినిధి డ్మిట్రీ పెస్కోవ్ పేర్కొన్నారు.




న్యూఢిల్లీ: ఉక్రెయిన్– రష్యా యుద్ధ సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉక్రెయిన్‌లో చిక్కుకున్న భారతీయులందరికీ ఊరటనిచ్చే విషయం చెప్పారు. సొంత ఖర్చుతో వెనక్కి తీసుకురావాలని కేంద్రం నిర్ణయించింది. భారతీయులను సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మోదీ ఇప్పటికే చర్చలు జరిపారు. భారత విమానాలు ఉక్రెయిన్ చేరుకుని భారతీయులను వెనక్కు తీసుకువచ్చేందుకు మార్గం సుగమం చేశారు.

## ఎయిర్‌పోర్ట్‌ల అభివృద్ధి కోసం కేంద్రానికి సీఎం జగన్ లేఖలు

తాడేపల్లి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. ఇవాళ(శుక్రవారం) కేంద్రానికి లేఖలు రాశారు. విశాఖ, విజయవాడ, తిరుపతి విమానాశ్రయాలు అభివృద్ధి చేయాలని లేఖల్లో ఆయన కోరారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీ, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, రక్షణ శాఖలకు వేర్వేరుగా లేఖలు పంపారు సీఎం వైఎస్ జగన్.



## తెలుగు విద్యార్థులు తరలింపునకు చర్యలు తీసుకోండి: జగన్

అమరావతి : విదేశాంగ మంత్రి జైశంకర్‌కు సీఎం జగన్ ఫోన్‌కాల్ చేశారు. ఉక్రెయిన్‌లో తెలుగు విద్యార్థులు చిక్కుకున్నారని సీఎం వెల్లడించారు. తెలుగు విద్యార్థులు తరలింపునకు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల తరలింపుకు కేంద్రం చర్యలు తీసుకుంటోందని జైశంకర్ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ పొరుగు దేశాల మీదుగా తరలిస్తామని జైశంకర్ వెల్లడించారు.

## ఉక్రెయిన్‌లో ఏపీ విద్యార్థులు సురక్షితం: మంత్రి ఆదిమూలపు



గుంటూరు: ఉక్రెయిన్‌లో ఉన్న ఏపీ విద్యార్థులు అందరూ క్షేమంగా ఉన్నారని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. నగరంలోని జడ్పీ సమావేశ మందిరంలో గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం రాష్ట్ర సర్వసభ్య సమావేశం జరిగింది. దీనిలో పాల్గొన్న మంత్రి ఆదిమూలపు మాట్లాడారు. ఉక్రెయిన్‌లో ఉన్న విద్యార్థులను సురక్షితంగా తీసుకురావడానికి అన్ని రకాల చర్యలు చేపట్టామన్నారు. ఫ్లైట్ లు అందుబాటులో లేకపోవడంతో కొంత ఆలస్యం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. సుమారు 4000 మంది విద్యార్థులు ఉక్రెయిన్‌లో ఉన్నట్లు సమాచారం ఉందని ఆయన తెలిపారు. పవన్ కళ్యాణ్ సినిమాకి ఆటంకాలు సృష్టిస్తున్నారని అనడం సరికాదన్నారు. తాగి మైకులు ముందుకు వచ్చి వాగే వారి మాటలను పట్టించుకోబోమని ఆయన అన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, గ్రంథాలయ పరిషత్ చైర్మన్ శేషగిరిరావు, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదనరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ భుత్వం, పవన్ అభిమానుల మధ్య వార్



అమరావతి: ఏపీలో భీమ్లా నాయక్ సినిమా విడుదల నేపథ్యంలో ప్రభుత్వం, నటుడు పవన్‌కల్యాణ్ అభిమానులు మధ్య యుద్ధం నడుస్తోంది. సీ సెంటర్లలో పలు థియేటర్లలో భీమ్లా నాయక్ సినిమా ప్రదర్శించలేదు. ఇప్పటికీ థియేటర్లు మూసివేసి ఉన్నాయి. టిక్కెట్ రూ.10తో సినిమా ఆడించలేమని థియేటర్ల యాజమాన్యాలు స్పష్టం చేస్తున్నాయి. కృష్ణా జిల్లాలో సీ క్లాస్ సెంటర్లలో 30 థియేటర్లు మూసివేశారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. థియేటర్లకు ముందుగానే రెవెన్యూ అధికారులు నోటీసులు ఇవ్వడంతో సినిమా వేయకూడదని నిర్ణయానికి వచ్చినట్లు థియేటర్ల యాజమాన్యాలు తెలిపాయి. సినిమా ప్రదర్శించని థియేటర్ల ఎదుట పవన్ కల్యాణ్ అభిమానుల ఆందోళన చేస్తున్నారు. రాష్ట్రంలో పలు థియేటర్ల దగ్గర రెవెన్యూ, పోలీస్ బృందాల నిఘా పెట్టారు. బ్లాక్ మార్కెట్, అదనపు షోలు వేస్తే థియేటర్లకు రెవెన్యూ అధికారులు షోకాజ్ నోటీసులు ఇస్తున్నారు.

## భారతీ సిమెంట్ రేటుపై లేని నియంత్రణ 'భీమ్లా నాయక్' సినిమాపై ఎందుకు..? చంద్రబాబు



అమరావతి: టాలీవుడ్ హీరో, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నటించిన "భీమ్లానాయక్" సినిమా విషయంలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరు ప్రభుత్వ ఉగ్రవాదాన్ని తలపిస్తోందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ఇవాళ రిలీజ్ అయిన 'భీమ్లానాయక్' చిత్రంపై ట్విట్టర్ వేదికగా బాబు స్పందిస్తూ... రాష్ట్రంలో ఏ వ్యవస్థనూ జగన్ వదలడం లేదన్నారు. చివరికి వినోదం పంచే సినిమా రంగాన్ని కూడా తీవ్రంగా వేధిస్తున్నారని మండిపడ్డారు. వ్యక్తులను టార్గెట్‌గా పెట్టుకుని వ్యవస్థలను నాశనం చేస్తున్న ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

ఏంటీ నియంత్రణ!

భారతీ సిమెంట్ రేటుపై లేని నియంత్రణ 'భీమ్లా నాయక్' సినిమాపై ఎందుకు..? అని ఆయన ప్రశ్నించారు. ప్రపంచ స్థాయికి వెళ్లిన తెలుగు సినిమాను తెలుగు రాష్ట్రంలో వేధిస్తున్న జగన్.. తన మూర?పు వైఖరి వీడాలని హితవుపలికారు. రాష్ట్రంలో ఉన్న ప్రజా సమస్యలు అన్నీ పక్కన పెట్టి.. థియేటర్ల దగ్గర రెవెన్యూ ఉద్యోగులను కాపలా పెట్టిన ప్రభుత్వ తీరు తీవ్ర అభ్యంతరకరమన్నారు. ఉక్రెయిన్‌లో చిక్కుకున్న తమ వారిని రక్షించేందుకు దేశంలో అన్ని రాష్ట్రాలన్నీ ప్రయత్నం చేస్తుంటే.. ఏపీ సీఎం మాత్రం భీమ్లా నాయక్‌పై కక్ష సాధింపు చర్యల్లో బిజీగా ఉన్నారని యెద్దేవా చేశారు. తెలుగుదేశం తప్పును ఎప్పుడూ ప్రశ్నిస్తుందని.. నిలదీస్తుందని స్పష్టం చేశారు. భీమ్లా నాయక్ విషయంలో వేధింపులు వెంటనే విరమించుకోవాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.



## పార్స్ తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్ గా డాక్టర్ బిక్షపతి మాచర్ల



ఫిబ్రవరి25 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికారం సమితి(పార్స్) డాక్టర్ భిక్షపతి మాచెర్ల తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్గా నియమితులయ్యారు. ఈ మేరకు పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివభాగ్యరావు బహుజన డాక్టర్ భిక్షపతి మాచెర్ల తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్గా డాక్టర్ భిక్షపతి మాచెర్ల , రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా, మండలాల్లో నాయకత్వాన్ని తయారు చేయాలని తద్వారా బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్స్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ కోలా జనార్ధన్ డాక్టర్ భిక్షపతి మాచెర్ల కు అభినందనలు తెలియజేశారు. డాక్టర్ భిక్షపతి మాచెర్ల నియామ కంపట్ల పలువురు బహుజనులు హర్షం వ్యక్తం చేశారు

## రద్దు చేసిన ఎస్సీ/ఎస్టీ సంక్షేమ పథకాలు తిరిగి ప్రారంభించాలి




విజయవాడ (ధర్నాచౌక్), ప్రజా పాలన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిన ఎస్సీ/ఎస్టీ సంక్షేమ పథకాలు తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ 2రోజులు నిరసన దీక్షను విజయవాడ ధర్నాచౌక్ వద్ద ప్రారంభం అయ్యింది . ఈ దీక్ష మాలమహాసభ వ్యవస్థాపకులు మల్లెల వెంకట్రావు అధ్యర్యంలో మాలమహనాడు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ఫ్రాన్సిస్ నిర్వహణలో జరిగింది . ఈ దీక్ష శిబిరంలో 23 ఎస్సీ/ఎస్టీ/బిసి సంఘాలు పాల్గొన్నాయి . ఈ దీక్షను రిటైర్డ్ ఐ ఆర్ ఎస్ ఉప్పులేటి దేవి ప్రసాద్ ప్రారంభించగా , మందా వెంకటేశ్వరావు మాదిగ డా. బి. ఆర్ అంబెడ్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు . ఈ నిరసన దీక్షలో మాలమహాసభ వ్యవస్థాపకులు మల్లెల వెంకట్రావు , ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మందా వెంకటేశ్వరావు , మాలమహాసేన జాతీయు అధ్యక్షుడు అలగా రవికుమార్ , మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు గోళ్ళ అరుణ్ , దళిత మహాసభ నాయకులు పొలిమెట్ల దేవకాంతారావు , మాలమహానాడు కృష్ణాజిల్లా అధ్యక్షులు దోవా గోవర్ధన్ , మాలయువత కన్వీనర్ దాసరి రంగనాథ్ , కుచ్చిపిడి చంద్ర , బోణిగల ప్రదీప్ , జైభీమ్ పీపుల్స్ జేఏసీ అంబటి కొండలరావు , సామాజిక న్యాయపోరాట సమితి నాయకులు పెరురి మురళి , వంపుగాని గురవయ్య తదితరులు పాల్గొన్నారు . ఈదీక్షకు మద్దతుగా తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు గద్దె రామ్మోహన్ , మాజీ మంత్రి వర్యులు నక్కా ఆనంద్ బాబు , పీతల సుజాత , జనసేన రాష్ట్రనాయకులు విజయ్ కుమార్ , జైభీం యాక్సిస్ జస్టిస్ నాయకులు పరసా సురేష్ బాబు , సీపీఎం పార్టీ రాష్ట్రకమిటీ సభ్యులు తదితర నాయకులు పాల్గొని తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు .



## వి.ఆర్.ఎ. ల దీక్షకు మద్దతు తెలియజేసిన వేటపాలెం జెడ్ పి టి సి



వేటపాలెం : వేటపాలెం మండలకాంప్లెక్స్ లోని ఎమ్మార్వో ఆఫీస్ వద్ద గత 20 రోజులుగా విఆర్ఎ లు చేస్తున్న దీక్షకు, వేటపాలెం జెడ్ పి టి సి బండ్ల తిరుమలాదేవి హాజరై సంపూరమద్దతు తెలియజేశారు. గతంలో ప్రతిపక్షంలో వున్నప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేస్తున్న సమయములో, 13 జిల్లాలకు సంబంధించిన వీఆర్ఏలు, వారి యొక్క సమస్యలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి తెలియజేశారు. వీఆర్ఏల జీతాలు 10వేల నుంచి రు. 21 వేలు చేయాలని, అదే విధముగా వారి కుటుంబ సభ్యుల్లో ఎవరైనా చనిపోయి ఉంటే, వారికి సంబంధించిన వారికి ఉద్యోగం ఏర్పాటు చేయాలని, అలాగే ఉద్యోగ భద్రత కూడా ఉండాలని, ప్రభుత్వం ద్వారా వచ్చే బెనిఫిట్స్ అందాలని వారు కోరుచున్నారన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, విఆర్ఎ ల సమస్యలు పరిష్కరించాలని, జెడ్ పి టి సి బండ్ల తిరుమలాదేవి, ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శాంతినికేతన్ మహిళా మండలి అధ్యక్షులు సుశీల, గ్రామ పంచాయతీ మెంబర్ బులసల రామలక్ష్మి, జిల్లా యానాది సేవా సంఘం జిల్లా నాయకులు మద్దాలి ఇజ్రాయిల్ పాల్గొన్నారు .

## ఎస్సీ ఎస్టీ సంక్షేమ పథకాలు ప్రారంభించాలంటూ విజయవాడలో 48 గంటల నిరసన దీక్ష విజయవంతం : గోదా జాన్ పాల్



విజయవాడ(ప్రజాపాలన ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిన ఎస్సీ ఎస్టీ సంక్షేమ పథకాలను తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ విజయవాడ ధర్నాచౌక్ లో ఏర్పాటు చేసిన నలభై ఎనిమిది గంటల నిరవధిక నిరసన దీక్షకు సంబంధించిన కరపత్రం ఆవిష్కరించారు మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గోదా జాన్ పాల్. ఈ యొక్క కార్యక్రమానికి దూదేకుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కాశింపీరా జాతీయ గిరిజన సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు కుంభా బ్రహ్మయ్య మాలమహానాడు నరసరావుపేట నియోజకవర్గ అధ్యక్షులు ఉస్తెల జయరావు లు పాల్గొనగా రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గోదా జాన్ పాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన సంక్షేమ పథకాలు ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో నిర్వీర్యం చేసి దళిత గిరిజన ప్రజలను విద్య ఆర్థిక సామాజిక రంగాల్లో అణచివేసే ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందని ఇప్పటికైనా ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన ఏవైతే సబ్ ప్లాన్ నిధులు ఎస్సీ కార్పొరేషన్ నిధులు అలాగే బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాలతో పాటు భూమి కొనుగోలు పథకం అంబేద్కర్ విదేశీ విద్యాదీవెన ఇలాంటి మరెన్నో పథకాలను దళిత గిరిజన ప్రజానీకానికి దూరం చేసారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిలిపివేసిన పథకాలను అమలు చేయకపోతే విజయవాడలో జరిగిన నిరవధిక నిరసన దీక్ష ద్వారా రాష్ట్రంలో ఉండబడే ప్రతి ఒక్క సంఘ నాయకుల ద్వారా ప్రతీ గ్రామంలో ప్రజలను చైతన్యపరిచి ప్రభుత్వాన్ని గద్దె దింపే దిశగా ఈ పోరాటం వెళుతుందని ఈ నియోజకవర్గంతో పాటు జిల్లాలోని ప్రజాస్వామ్యవాదులు అంబేద్కర్వాదులు దళిత గిరిజన ప్రజానీకం అంతా ఏకమై విజయవాడలో నిరసన దీక్ష కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గోదా జాన్ పాల్ పిలుపునిచ్చారు ఈ కరపత్రిక ఆవిష్కరణలో పాల్గొన్న వారు చావా బాబు, యన్నం బుజ్జి, మెడ బలిమి సాంబశివ, చావా నాసరమ్మ, జంగా మంగా, కాళ్ల గడ్డ మేరీ, జంగా స్వప్న, సంద్ర వెంకట రత్నం, మొగిలి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పార్స్ తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్గా వసపాక నరసింహస్వామి నియామకం



ఫిబ్రవరి25 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికారం సమితి(పార్స్) వశపాక నరసింహ స్వామి తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్గా నియమితులయ్యారు. ఈ మేరకు పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివభాగ్యరావు బహుజన వశపాక నరసింహ స్వామి తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్గా వశపాక నరసింహ స్వామి రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా, మండలాల్లో నాయకత్వాన్ని తయారు చేయాలని తద్వారా బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్స్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ కోలా జనార్ధన్ వశపాక నరసింహ స్వామి కి అభినందనలు తెలిపారు. వశపాక నరసింహ స్వామి నియామకం పట్ల పలువురు బహుజనులు శుభాకాంక్షలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## సవరణ

నిన్నటి ప్రజాపాలన సంచికలో బ్లడ్ కాన్సర్ తో బాధపడుతున్న విద్యార్థిని ప్రభుత్వం ఆదుకోవాలి అనే శీర్షికతో ప్రచురితమైన వార్తలో రు 5 లక్షలకు బదులుగా సాంకేతిక లోపం వల్ల రూ. 50 లక్షలు అని ప్రచురితమైనది. కావున పాఠకులు గమనించగలరు. ఈ పొరపాటుకు చింతిస్తున్నాము.

## డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతిని సన్మానించిన ఆటో యూనియన్



బాపట్లప్రజాపాలన ప్రతినిధి : బాపట్ల ను జిల్లా గా సాధించిన శుభ సందర్భంలో బాపట్ల ఆటో యూనియన్ ఆధ్వర్యంలో డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతిని సన్మానించారు. శుక్రవారం నాడు ఆటో యూనియన్ నాయకులు రఘుపతి నివాసానికి వెళ్లి పూలమాలలు, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.

## "సిని"మా"పై సీఎం జగన్ కక్ష సాధింపు...!

### తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి



ఒంగోలు : ఆహ్లాదం పంచే సినిమాపై కూడా, ముఖ్యమంత్రి వై. ఎస్ జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం సరికాదని, ప్రభుత్వ తీరు పట్ల, ప్రజల్లో ఆగ్రహ జ్వాలలు వ్యక్తం అవుతున్నాయని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు,పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. భీమ్లానాయక్ సినిమా విడుదల పట్ల ప్రభుత్వం వ్యవహరించిన తీరును ఆయన ఖండించారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా, సినిమా థియేటర్ల వద్ద ప్రభుత్వ యంత్రాంగాన్ని మోహరించి, అలజడి సృష్టించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి కే దక్కుతుందన్నారు. సరదాగా కుటుంబ సభ్యులతో, ఆహ్లాదంగా గడిపే సినిమా థియేటర్ల వద్ద , పోలీసులు,రెవెన్యూ అధికారులు హడావుడి తనిఖీలు చేయడం ఏమిటన్నారు. ప్రభుత్వం వ్యవహరించిన తీరు పట్ల సామాన్య ప్రజల్లో సైతం ఆగ్రహావేశాలు వ్యక్తమౌతున్నాయన్నారు. రెవెన్యూ అధికారులు, పోలీసు యంత్రాంగం, సినిమా థియేటర్ల వద్ద కాపలా కాయడం, రాష్ట్రంలో ఒక మాయని మచ్చలా ఉందన్నారు. వీఆర్వో , రెవిన్యూ ఇన్స్పెక్టర్ సినిమా థియేటర్లో దగ్గరుండి టిక్కెట్లు అమ్మడం చరిత్రలో ఒక చీకటి రోజన్నారు. ప్రజా సమస్యలన్నీ పక్కన పెట్టి.. .థియేటర్ల దగ్గర రెవెన్యూ ఉద్యోగులను కాపలా పెట్టిన ప్రభుత్వ తీరు తీవ్ర అభ్యంతరకరం అన్నారు. గతంలో గురువులతో మద్యం విక్రయా లు చేయించిన చరిత్ర దేశంలోనే ఒక్క ఆంధ్రప్రదేశ్లోనే ఉందన్నారు. సీఎం కక్షసాధింపు చర్యలకు ఉద్యోగులను పావులుగా వాడు కోవడం తగదన్నారు. రాష్ట్రంలో ఏ వ్యవస్థనూ సిఎం జగన్ వదలడం లేదని,చివరికి వినోదం పంచే సినిమా రంగాన్ని కూడా తీవ్రంగా వేధిస్తున్నాడన్నారు. భీమ్లానాయక్ సినిమా విషయంలో, జగన్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును, ప్రజలందరూ గమనిస్తున్నారని పేర్కొన్నారు. వ్యక్తులను టార్గెట్ చేస్తూ వ్యవస్థలను నాశనం చేస్తున్న ప్రభుత్వానికి గుణపాఠం తప్పదన్నారు. భీమ్లా నాయక్ విషయంలో థియేటర్ల యాజ మాన్యాలపై వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పెద్దలతో చర్చలు నిర్వహించిన సీఎం సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చి ఒక పెద్ద సినిమా విడుదల సందర్భంగా, ఆ సమస్యను పరిష్కరించకపోవడం సినిమా రంగంపై ఆయన చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. ప్రకా శం జిల్లాలో ప్రభుత్వ వేధింపులతో, 43 థియేటర్లు ఓపెన్ చేయలేదన్నారు. జీవో నెంబర్ 35 వల్ల రాష్ట్ర వ్యాప్తంగా అనేక థియేటర్లు తెరుచు కోలేదన్నారు. సీ సెంటర్ థియేటర్లలో,టికెట్ ధర రూ. 5,10,15 ఉండడంతో థియేటర్ యాజమాన్యాలు చేతులెత్తేశాయన్నారు. షో వేస్తే కరెంట్కు సైతం సరిపోవని, యాజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ఉద్యోగుల వేతనాలకు సైతం ఇవ్వ లేమని ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచించకుంటే తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు.

## పెదపాలపర్రును గుడివాడ డివిజన్, కృష్ణాజిల్లాలో కొనసాగించాలని గ్రామస్తుల వినతి

గుడివాడ : జిల్లాల పునర్ విభజన నేపథ్యంలో పెదపాలపర్రు గ్రామాన్ని గుడివాడ రెవిన్యూ డివిజన్ పరిధి కృష్ణా జిల్లాలోనే కొనసాగించేలా ప్రయత్నిస్తానని ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మాత్యులు కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) హామీ ఇచ్చారు. ప్రస్తుతం కైకలూరు నియోజవర్గం ముదినేపల్లి మండలంలో ఉన్న తమ గ్రామం జిల్లాల పునర్ విభజన వల్ల తీవ్రంగా ఇబ్బంది పడనుందని, ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న రెవిన్యూ డివిజన్ కేంద్రం 70 కిలోమీటర్ల దూరానికి మారుతుందని గ్రామస్థులు మంత్రికి విన్నవించారు. గ్రామ పెద్దలు కొరిపల్లి కృష్ణ ప్రసాద్, చల్లగుళ్ల సుబ్రమణ్యేశ్వర వరప్రసాదు, బొప్పన ప్రసాద్, చల్లగుళ్ల శ్రీకాంత్, కన్నెపోటు శ్రీనివాసరావు, చిలుకూరి ఫణి కుమార్ తదితరులు శుక్రవారం మంత్రి నివాసంలో కలిసి దాదాపు 1500 మంది గ్రామస్థుల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడు బొప్పన ప్రసాద్ మాట్లాడుతూ తమ గ్రామాన్ని ఏలూరు జిల్లాలో కలపటం వల్ల తాము అన్ని విభిన్న విధాలుగా నష్టపోతామని కొడాలి దృష్టికి తీసుకువచ్చారు. పాలనా సౌలభ్యం కోసం ముఖ్యమంత్రి చేపట్టదలచిన జిల్లాల పునర్ విభజన అభినందనీయమని, కాని ప్రతిపాదిత జిల్లాలను యధాతథంగా ఆమోదిస్తే మా గ్రామం పరిపాలనా సౌలభ్య రహితంగా మారుతుందని వివరించారు. ప్రస్తుతం ఉన్న రెవిన్యూ డివిజన్ తమ గ్రామానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉందని, జిల్లా కేంద్రం మచిలీపట్నం కాగా ఇది 35 కిలోమీటర్ల దూరంలో ఉందని, కాని కైకలూరు నియోజకవర్గ పరిధిలో ఉన్న మా గ్రామాన్ని ఏలూరు జిల్లాగా ప్రతిపాదించటం వల్ల రెవిన్యూ డివిజన్ ముఖ్య కేంద్రం, జిల్లా కేంద్రం దాదాపు 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఏలూరుకు మారుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. ఫలితంగా రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం నిన్నటి వరకు 5 కిలోమీటర్ల దూరంలోని గుడివాడ వెళ్లిన తాము ఇకపై 70 కిలోమీటర్లు ప్రయాణించవలసి ఉందన్నారు. కెడిసిసి బ్యాంకు మాజీ జిఎం కొరిపల్లి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ తమ గ్రామ అవసరాలు గుడివాడతోనే ముడిపడి ఉన్నాయని, రైతుల బ్యాంకు ఖాతాలు, పోస్టాఫీసు, రిజిస్టేషన్ కార్యాలయం గుడివాడకు కేటాయించబడి ఉండగా, గ్రామస్థుల వైద్య అవసరాలకు సైతం 5 కిలోమీటర్ల దూరంలో గుడివాడే కీలకమని మంత్రికి వివరించారు. తమ గ్రామాన్ని ఏలూరు జిల్లాలో కలపటం వల్ల వ్యవసాయ దారులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని, సరిహద్దులోని గుడివాడ రూరల్ మండలం మోటూరు, దొండపాడు, పాత చవటపల్లి , గుడ్లవల్లేరు మండలం చంద్రాల, విన్నకోట గ్రామాలలో సైతం తమకు వ్యవసాయ భూమలు ఉండగా, జిల్లా మార్పు ఫలితంగా ఆస్తులు ఒక జిల్లాలో నివాసం మరోక జిల్లాలో అవుతాయని పేర్కొన్నారు. చల్లగుళ్ల సుబ్రమణ్యేశ్వర వరప్రసాదు మాట్లాడుతూ విద్యార్థుల పరంగా ఎదురయ్యే ఇబ్బంది మరింత భాధాకరమని ప్రతిపాదిత ఏలూరు జిల్లాలో గ్రామస్థులు నివాసం ఉంటుండగా, పిల్లలు గుడివాడలో విద్యాభ్యాసం చేస్తారని, వారి ధృవీకరణ పత్రాలలో కృష్ణా జిల్లాగా నమోదు అవుతుందని, తల్లి దండ్రులు ఏలూరు జిల్లాలో ఉండటం వల్ల పొట్ట చేతపట్టుకుని విభిన్న అవసరాల కోసం ఇతర రాష్ట్రాలు, దేశాలు వెళ్లినప్పుడు ఇది కూడా సమస్యగా మారుతుందని పేర్కొన్నారు. గ్రామస్థుల విన్నపాన్ని సావధానంగా విన్న మంత్రి కొడాలి తప్పని సరిగా న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని స్పష్టం చేసారు.

## ఉక్రెయిన్లో చిక్కుకున్న ఏపీవాసులు..

అమరావతి: ఉక్రెయిన్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్లో చిక్కుకున్న ఏపీ విద్యార్థుల కోసం ఆంధ్రపదేశ్ ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. వారిని సురక్షితంగా రాష్ట్రానికి తరలించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించింది. ఈ క్రమంలో శుక్రవారం మధ్యాహ్నం సీఎస్ సమీర్ శర్మ సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు ఉక్రెయిన్లో తెలుగు వారి కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు జరిగిందన్నారు. కృష్ణ బాబు, ఏ. బాబు, అరుణ్ కుమార్, దినేష్ కుమార్, గీతేష్ శర్మలతో కూడిన బృందంతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. కాగా, 1902కి కాల్ చేసి పిల్లల వివరాలు చెప్పాలన్నారు. ఇదిలా ఉండగా.. ఉక్రెయిన్ సరిహద్దు ప్రాంతాల్లో రెండు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. అక్కడికి వారిని రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వారి కోసం ం48660460814, ం48606700105 నంబర్లతో కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేశామన్నారు. అయితే, కం?ట్రోల్ రూమ్ నెంబర్లకు ఇప్పటికే 130 మంది కాల్ చేశారని, వారిలో వెయ్యి మంది తెలుగు విద్యార్థులు ఉన్నారని చెప్పారు. విద్యార్థుల కోసం ప్రతీ జిల్లా కలెక్టర్ ఆఫీసులో జిల్లా సెల్ను ఏర్పాటు చేశామన్నారు. స్వరాష్ట్రానికి విద్యార్థుల తరలింపుపై సీఎం జగన్ ప్రతీ రోజు సమీక్షిస్తున్నారని తెలిపారు. ప్రతీ విద్యార్థిని ట్రేస్ చేసి రోడ్డు మార్గంలో వారిని బోర్డర్కు తీసుకువచ్చి అక్కడి నుంచి విమానంలో రాష్ట్రానికి రప్పిస్తామని స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రభుత్వం నుండి పూర్తి సహకారం ఉంటుందని వెల్లడించారు.

## కోన దంపతులను ఘనంగా సత్కరించిన యానిమేటర్లు



బాపట్లప్రజాపాలన ప్రతినిధి :- బాపట్ల ను జిల్లా గా సాధించిన శుభ సందర్భంలో బాపట్ల మండలం యానిమేటర్ల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉప సభాపతి కోన రఘుపతి దంపతులను ఘనంగా సన్మానించారు. శుక్రవారం నాడు రఘుపతి నివాసానికి వెళ్లి పూలమాలతో ఘనంగా సత్కరించి కేక్ కట్ చేయించినారు. ఈ కార్యక్రమంలో యానిమేటర్ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కేంద్రీయ విద్యాలయం నందు హెల్ప్ పౌండేషన్ ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం



ప్రజాపాలన సతైనపల్లి : విద్యార్థులకు ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి . కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ లికిరణ్ రెడ్డిలి శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులు వారికున్న దంత సమస్యలను ప్రాథమిక దశలో వైద్యులకు చూపించాలని వ్యాధి ముదిరిన తర్వాత వైద్యులు సంప్రదించిన ప్రయోజనం తక్కువగా ఉంటుందని అన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి లిఅమరావతి డెంటల్ కేర్‌లి హాస్పిటల్ వైద్యులు లిడాక్టర్‌లి లిసాదు నరసింహారావులి మాట్లాడుతూ లాక్ డౌన్ లో 90 లక్షల మంది చిన్నారులు దంత పరమైన సమస్యల పరీక్షలకు దూరం అయ్యారని, నోరు బాగుంటేనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, పరిశుభ్రమైన నోటితోనే వ్యాధులను దూరం పెట్టవచ్చని, ఆరోగ్యకరమైన శరీరానికి ఆరోగ్యవంతమైన నోరు అవసరమని తెలిపారు.. నోరు పరిశుభ్రంగా లేనిచో బ్యాక్టీరియా చేరి చిన్న వయసులో దంతాలు చెడిపోయే ప్రమాదం ఉందని కావున ప్రతి రోజు క్రమం తప్పకుండా రెండు సార్లు దంతాలను శుభ్ర పరచుకోవాలి. మనం మాట్లాడే సమయంలో బ్యాక్టీరియా నోటిలో చేరటం వలన నోరు దుర్వాసన వస్తుందని దానివలన ఇతర సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు పాఠశాల ఉపాధ్యాయులు ఎల్ వి ఎల్ నరసింహ కుమార్, సుబ్బారావు, కోటేశ్వరరావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తరగతులు తరలించవద్దు..

### పెనికేరు గ్రామస్తులు,తల్లిదండ్రులు ఆందోళన...



ఆలమూరు (ప్రజాపాలన ప్రతినిధి) : ఆలమూరు మండలంలోని పెనికేరు గ్రామ యంపీపీ పాఠశాలలోని తరగతుల విలీనంపై గ్రామస్తులు, తల్లిదండ్రులు ఎంపీడీఓ ,యంఈఓ కార్యాలయాలను శుక్రవారం ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్ఈపి 2020లో భాగంగా మా పాఠశాలలోని తరగతులు ఆలమూరు ఉన్నత పాఠశాలలో విలీనం చేసేందుకు సన్నాహాలు జరుగుతునట్లు తెలియవచ్చిందన్నారు. 3,4,5 తరగతులలో విద్యను అభ్యసించే చిన్న వయసు విద్యార్థులు మూడు కిలోమీటర్ల ఎలా ప్రయాణిస్తారని ప్రశ్నించారు. విద్యార్థుల ఇక్కట్లను గుర్తించి పునరాలోచించాలని కోరుతూ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని యంఈఓ రామచంద్రరావు, సూపర్టెండెంట్ సురేంద్రరెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఖండవిల్లి మురళికృష్ణ, సర్పంచ్ వనుం చిన్నవతి జార్జిబాబు, వార్డు మెంబర్లు దాసరి భాస్కరావు, గొడవర్తి భాస్కరావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తరగతి గదులే భావిభారత పౌరులను తయారుచేసే కర్మాగారాలు: ప్రభుత్వ విప్ చిర్ల



రావులపాలెం (ప్రజాపాలన ప్రతినిధి) :రావులపాలెం మండలం ఊబలంక గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్ ను ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిర్ల మాట్లాడుతూ తరగతి గదుల్లోనే భావిభారత పౌరులు తయారవుతారని వారి మేధోసంపత్తిని పెంపొందించే ఇటువంటి ప్రయోగశాలలు ఏర్పాటు అభినందనీయమని అన్నారు. ముఖ్యమంత్రిగా వై.యస్.జగన్మోహన్ రెడ్డి భాధ్యతలు చేపట్టినప్పటి నుండి విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు చేస్తున్నారని, మన బడి నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల రూపురేఖలు సమూలంగా మర్చివేయడం జరిగింది అని జగనన్న గోరుముద్ద పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని అన్నారు.

## కొండపల్లి ఐడిఎ (పారిశ్రామికవాడ) నుంచి వస్తున్న మురుగునీటి సమస్య పై స్పందించిన శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాదు



కొండపల్లి ఫిబ్రవరి 25 ప్రజాపాలన ప్రతినిధి:శుక్రవారం కవులూరు విచ్చేసిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదుకి కవు లూరు గ్రామ నాయకులు స్థానిక ప్రజా ప్రతినిధులు కొండపల్లి కట్టుబడిపాలెం కు చెందిన ఐడిఎ పరిశ్రమల నుంచి విడుదల చేస్తున్న కాలుష్య కారక నీటి వలన తమ పంట పొలాలు దెబ్బతింటున్నాయని అ నారోగ్యాలకు గురై గ్రామస్తులు ఇబ్బందులు పడు తున్నట్లుగా తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు వారితో మాట్లాడుతూ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, పరిశ్రమల శాఖ అధికారులతో మాట్లాడి స మ స్య పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.కాలు ష్యానికి కారకులైన పరిశ్రమల యజమానులు తక్షణ మే స్పందించి సమస్యను పరిష్కరించుకోవాలని లే నిపక్షంతో చర్యలు తప్పవని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

# సహజ వనరులను సంరక్షిద్దాం

సత్తెనపల్లి: ప్రజాపాలన :ప్రతి గృహిణికి రెండు చెత్త బుట్టలు ఎందుకు ఇస్తున్నారు..? తడి పొడి చెత్తను ఎందుకు వేరు చేయమంటున్నారు..? వేరు చేసిన వాటిని ఎక్కడ వేస్తున్నారు.? ఏం చేస్తున్నారు.. అనే ప్రశ్నలకు సమాధానం, వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించడవే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని శాసనసభ్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. శుక్రవారం 13 వ వార్డు కౌన్సిలర్ కౌన్సిలర్ బండి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో శాసన సభ్యులు అంబటి రాంబాబు కుమార్తె లిఅంబటి శ్రీజలి సౌజన్యంతో డస్ట్ బిన్ ల పంపిణీ కార్యక్రమం జరిగింది.



కార్యక్రమానికి మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహజ వనరుల సంరక్షణ.. వ్యర్థాల నిర్వహణ తోనే సాధ్యమన్నారు. చెత్త సమస్య ప్రపంచాన్ని పట్టిపీడిస్తుందన్నారు. వ్యర్థాలను క్రమ పద్ధతిలో నిర్వహణ, పునర్వినియోగం చేయకపోతే భవిష్యత్తులో ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతుందన్నారు. చెత్త నుండి సంపద తయారు చేసేందుకు వ్యర్థాలను వేరు చేయటం నిరంతర ప్రక్రియ అన్నారు. వ్యర్థాల నిర్వహణపై గృహిణులకు స్పష్టమైన అవగాహన కలిగిన తర్వాత పంపిణీ చేయాలన్నదే మా ఉద్దేశ్యమన్నారు. గృహావసరాల తర్వాత వచ్చే వ్యర్థాలను పునర్వినియోగం ద్వారా సంపద, గ్యాస్, విద్యుత్ ..తయారు జరుగుతుందన్నారు. పొడి చెత్త నుంచి కూడా ఆదాయం సమకూరుతుందని ప్రజలు స్వాగ్వీ క రించాలని సూచించారు. అంబటి శ్రీజ మాట్లాడుతూ విదేశాలలో వైద్య విద్య అభ్యసిస్తున్నారు. మన దేశం ఇతర దేశాల కంటే తక్కువేమీ కాదన్నారు. క్రమశిక్షణ, వ్యక్తిగత పరిసరాల పారిశుధ్యం మెరుగుపడటం లో సమిష్టి కృషి జరగాలన్నారు. సామాజిక సేవా కార్యక్రమంలో నేను భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. కమిషనర్ కొలివి షమ్మీ మాట్లాడుతూ పారిశుద్ధ్యం, స్వచ్ఛత, వ్యర్థాల పునర్వినియోగం పై శాసన సభ్యులు వారి స్థాయిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న ఏకైక నియోజకవర్గం మనదేనన్నారు. శాసన సభ్యులు వారి ఆలోచనల మేరకు వీటిని అందిస్తున్నామని వివరించారు. అనంతరం స్థానిక మహిళలకు రెండు రకాల బెస్ట్ బిన్ లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గ మహిళా నాయకురాలు డాక్టర్ గీతా హసంతి, మున్సిపల్ వైస్ చైర్మన్ లు షేక్ నాగూర్ మీరా కోటేశ్వరరావు నాయక్, కౌన్సిలర్లు నాయకులు వాలంటిర్లు, అన్ని వార్డుల ఇంచార్జీలు పాల్గొన్నారు.

## ఎస్పీ విశాల్ గున్నీ తో కలిసి భవనాలను పరిశీలించిన ఎమ్మెల్యే డా. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట.ప్రజాపాలన :పలనాడు జిల్లా కేంద్రంగా నరసరావుపేటను ప్రకటించిన సందర్భంగా ఈ ఉగాది నుంచి నరసరావుపేట నుంచి పరిపాలన ప్రారంభంకానుంది. ఈ నేపథ్యంలో గుంటూరు జిల్లా ఎస్పీ విశాల్ గున్ని , శాసనసభ్యులు శ్రీ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తో కలిసి లింగంగుంట్ల లోని ఎన్ఎస్పీ కెనాల్స్ కార్యాలయాన్ని పరిశీలించారు. పరేడ్ గ్రౌండ్ కోసం ప్రస్తుతం కృష్ణవేణి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఉన్న ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గౌరవ శాసనసభ్యులు డా గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... పల్నాడు జిల్లా కేంద్రంగా నరసరావుపేటను ప్రకటించిన సీఎం కి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కేంద్రంగా నరసరావుపేటను ప్రకటించిన తర్వాత ఈ ఉగాది నుంచి పరిపాలన అంతా నరసరావుపేట నుంచి జరగనుందని.. అందుకు అనుగుణంగా కార్యాలయాల ఏర్పాటుకు భవనాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. జిల్లా యంత్రాంగం అంతా ఇక్కడ నుంచి పరిపాలన సాగించడానికి కావాల్సిన సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం పట్టనంలోని శివా గెస్ట్ హౌస్ లో కోటప్పకొండ తిరునాళ్ల పై సమీక్ష నిర్వహించారు. మార్చ్ 1న జరగనున్న కోటప్పకొండ తిరునాళ్ళకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళికతో కోటప్పకొండ తిరునాళ్ల నేపథ్యంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రతి ఒక్క భక్తుడు స్వామి వారిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ తో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గతంలో కంటే ఎక్కువ మంది సిబ్బందిని వినియోగించుకొని తిరునాళ్ళను విజయవంతం చేస్తామని ధీమా వ్యక్తంచేశారు. అన్ని శాఖల సహాయ సహకారాలతో పండుగను విజయవంతం చేసేలా చూస్తామని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ తిరునాళ్లకు ఏర్పాట్లు చేశామన్నారు. మూడు రోడ్లు అందుబాటులోకి తీసుకువచ్చి కొండకు వచ్చిన ప్రతి ఒక్క భక్తులు క్షేమంగా ఇంటికి తిరిగి వెళ్లాలా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చేస్తేనే తిరునాళ్ళ విజయవంతమైనట్లు అని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా త్రికోటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ప్రభలు క్షేమంగా ఇంటికి చేరేలా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బంది లేకుండా తిరునాళ్లు ఘనంగా జరగాలి

రాజుపాలెం: ప్రజాపాలన :గతంలో కంటే ఈసారి తిరుణాళ్లకు వచ్చే భక్తులకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నామని,అభివృద్ధి పనులు చేస్తున్నామని వారికి ఎలంటి అసౌకర్యము కలగకుండా తిరుణాళ్ల వేడుకలు భక్తి, శ్రద్దలతో ఘనంగా జరగాలని శాసనసభ్యులు లిఅంబటి రాంబాబులి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని



దేవరంపాడులో పల్నాటి తిరుమలగా భాసిల్లుతోన్న నేతి వెంకన్న స్వామి ఆలయ ప్రాంణంలో మార్చి 5 నుండి జరగనున్న తిరుణాళ్ల వేడుకలపై అన్ని శాఖల అధికారులతో సమీక్షా%--% సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంబటి మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం రూ. 20 లక్షలతో స్నానఘాట్‌లను నిర్మించామన్నారు. ప్రధానరహదారి నుండి 80 అడుగుల రోడ్డు ,డివైడర్, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామన్నారు. అన్ని ప్రధాన శాఖలు బాద్యతాయుతంగా పనిచేసి ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. వాహనాల పార్కింగ్, దుకాణాల ఏర్పాటు వంటి వాటిని ఆయా శాఖలు పరిశీలించాలన్నారు. అటవీ, అగ్నిమాపక, పోలీస్ విభాగాలతో మరో సారి సమావేశం నిర్వహిస్తానన్నారు.మార్చి 5న తిరుణాళ్ల ప్రారంభం రోజున దేవాదాయశాఖా మాత్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు, 19న తిరుమాల తిరుపతి దేవస్థానం చ్కెర్మన్ వైవి సుబ్బారెడ్డిలు ముఖ్య అతిథులుగా రానున్నారని అంబటి వెల్లడించారు. ముందుగా అంబటి కుటుంబ సభ్యులు స్వామివారి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సన్నాహక సమావేశంలో ఆలయ కమిటీ చ్కెర్మన్ అంబటి బ్రహ్మయ్య, ఎంపిపి తెలుకుట్ల రాజేశ్వరి, జడ్పిటిసి దొంతిరెడ్డి సునీతరెడ్డి, డిఎస్పి భాస్కరరెడ్డి,ఎంపిడిఓ శ్రీనివాసరావు, తహశీల్దారు శివారెడ్డి, కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు, మర్రి సుబ్బారెడ్డి, శంకర్రావు ఈఓ శ్రీనివాసరెడ్డి,ఇతర నాయకులు ఉన్నారు.

## కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మె ల్యే మొండితోక జగన్మోహనరావు



వీరులపాడు ఫిబ్రవరి 25 ప్రజాపాలన ప్రతినిధి:వీరుల పాడు మండలం లోని జుజ్జూరు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న పలు కల్వర్టుల పనులకు మరియు పలు అభివృద్ధి పనులకు శాసనసభ్యుడు మొండితోక జగన్ మోహన్ రావు శుక్రవారంశంకుస్థాపన నిర్వహించారు. అనంతరం గ్రామంలోని పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం అందజేసిన ఏకరూప వస్త్రాలనుఅయన పంపిణీ చేశారు అదేవిధంగా జుజ్జూరు గ్రామ సచివా లయంలో ఓ.టి.యస్ లబ్ధిదారులకు శాశ్వత గృహ హక్కు పత్రాలను అందజేశారుఈ కార్యక్రమంలో ఎం పీపీ, మార్కెట్ యార్డ్ చైర్మన్ , జెడ్ పి టి సి ,గ్రామ స ర్పంచ్ ,ఉప సర్పంచ్, పలువురు అధికారులు,వై ఎ స్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భారతి సిమెంటుపై లేని నియంత్రణ భీమ్లా నాయక్ సినిమాపై ఎందుకు..?



కొత్తపేట (ప్రజాపాలన ప్రతినిధి) : భారత దేశమంతా ఉక్రేయన్ లోని మన విద్యార్థులు పరిస్థితి ఏమిటని ఆందోళన చెందుతుంటే రాష్ట్రంలో జగన్మోహనరెడ్డి భీమ్లా నాయక్ సినిమాని ఎలా నియంత్రించాలని దృష్టి పెడుతున్నారని బండారు మండిపడ్డారు. భారతి సిమ్మెంటుపై లేని నియంత్రణ భీమ్లా నాయక్ సినిమాపై ఎందుకని. ప్రజాసమస్యలు పక్కన పెట్టి ఉద్యోగులను థియేటర్లు ధగ్గర కాపలా పెట్టిన తీర సిగ్గు చేటని ఆయన విమర్శించారు.ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నందుకే పవనకళ్యాణ్ సినిమాపై ప్రభుత్వం కక్ష గట్టిందని ,ఇతర సినిమా నటుల సినిమాలుకు లేని నిబంధనలు పవన్ సినిమాలుకు ఎందుకు పెట్టవలసి వచ్చిందనిఉదయం నుండే సినిమా థియేటర్లు వద్ద అధికార యంత్రాంగం పడిగాపులు చూస్తుంటే ఈ ప్రభుత్వానికి ప్రాధాన్యతలు ఏమిటో తెలుస్తుందని వ్యాఖ్యానించారు.కక్ష సాధింపులు తప్ప వైసీపీ నేతలుకు మరొక అంశము లేదన్నారు.ప్రభుత్వం ఇకనైనా తన ధోరణి మార్చుకొని సినీ పరిశ్రమపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని కోరుతున్నామని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు తెలిపారు.

## చెత్త సంపద తయారి కేంద్రాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి25: ఉంగుటూరు మండలం తేలప్రోలు జగనన్న లే అవుట్లు , జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల , చెత్త సంపద తయారి కేంద్రాలను జాయింట్ కలెక్టర్ శివ శంకర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పులపాక ప్రసన్నలక్ష్మీ , సర్పంచ్ లాం దిబోరా , ఉప సర్పంచ్ వింత ఆదినారాయణ రెడ్డి , తహశీల్దార్ వనజాక్షి , ఎంపిడివో జ్యోతి ఈవోపిఆర్డి విజయకుమార్ , హౌసింగ్ ఏఈ పలువురు అధికారులు , ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు, పాలకవర్గ సభ్యులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 26, ఫిబ్రవరి 2022


## సంక్షేమాన్ని తగ్గిస్తున్న ప్రభుత్వ వినియోగం

కొవిడ్‌తో ఉద్యోగాలు కోల్పోయి, పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీతో తమ చిన్న, మధ్యతరహా వ్యాపారాలను మూసివేసుకున్న సామాన్యులు ఇప్పుడు ధరల పెరుగుదలతో సతమతమవుతున్నారు. ఉద్యోగాలు లేక ఆదాయాలు తగ్గిపోయినప్పుడు మార్కెట్‌లో డిమాండ్ తగ్గిపోయి, ధరలూ తగ్గిపోతాయనేది అర్థశాస్త్ర వివేకం. అయితే ఇప్పుడు పరిస్థితి భిన్నంగా ఉంది. ప్రజల కొనుగోలు శక్తి బాగా తగ్గిపోయింది. అయినా మార్కెట్‌లో సరుకుల ధరలు అంతకంతకూ పెరిగిపోతున్నాయి! ఈ విచిత్ర పరిస్థితికి రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి- ప్రజలు తమ ఉద్యోగాలు, వ్యాపారాలను కోల్పోవడంతో పాటు ప్రభుత్వ వ్యయాలు అంతకంతకూ అధికమవడం. ప్రభుత్వాధికారులకు ఎస్‌యువి (స్పోర్ట్ యుటిలిటీ వెహికల్)లు సమకూర్చడంతో పాటు సెంట్రల్ విస్టా లాంటి వైభవోపేత నిర్మాణాలకు పూనుకోవడం, ప్రభుత్వోద్యోగుల వేతన భత్యాల పెరుగుదల ప్రభుత్వ వ్యయాలను ఇతోధికంగా పెంచి వేశాయి. ప్రజల నుంచి తగ్గిన డిమాండ్ (వినియోగదారు తనకు కావాల్సిన వస్తువును కొనాలనే కోరికనూ, కొనుగోలు శక్తినీ కలిగి ఉండటమే డిమాండ్) కంటే ప్రభుత్వ వినియోగంతో పెరిగిన డిమాండ్ అత్యధికంగా ఉంది. ఈ కారణంగా మార్కెట్‌లో మొత్తం మీద డిమాండ్ పెరుగుతుండడంతో ధరలూ పెరుగుతున్నాయి.

ధరల పెరుగుదలకు రెండో కారణం పర్యావరణ సంబంధితమైనది. ఇటీవల దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో ఒకేసారి వరదలు, దుర్భిక్షాలు మొదలైన ప్రకృతి వైపరీత్యాలు సంభవించాయి. తీవ్రమవుతున్న భూతాపం ఈ విపత్తులకు దారితీస్తోంది. భూగోళం వేడెక్కడమనేది ప్రపంచవ్యాప్త పరిణామమే అయినప్పటికీ స్థానికంగా పర్యావరణ విధ్వంసం ఆ విపత్తులను నిత్య ఘటనలుగా మార్చివేస్తోంది. ఉదాహరణకు హైవేల నిర్మాణానికి అడవులను నరికివేస్తున్నారు. దీనివల్ల కాలుష్య కారక వాయువుల ఉద్గారాల నిరోధం తగ్గిపోతోంది. వన్యప్రాణులు అంతరించిపోతున్నాయి. సాగునీటికి, విద్యుదుత్పత్తికి నదీజలాలను వినియోగించుకునేందుకై ఆనకట్టల నిర్మాణం పెరిగిపోతోంది. దీనివల్ల నదుల్లో చేపలు ఎగువ, దిగువ ప్రాంతాలకు వలస వెళ్ళలేకపోతున్నాయి. అవి క్రమంగా చనిపోతున్నాయి. జలచరాలు తగ్గిపోతుండడంతో నదీజలాల నాణ్యత కూడా తగ్గిపోతోంది. చేపలతో చాలా సులభంగా పరిశుభ్రమయ్యే నీటిని ఇప్పుడు మనం మురుగునీటి శుద్ధి కేంద్రాల ద్వారా శుభ్రపరచుకోవలసివస్తోంది. మన ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు పర్యావరణ విధ్వంసానికి దారితీస్తున్నాయి. వరదల మూలంగా టొమాటోల ఉత్పత్తి తగ్గిపోయింది. పర్యవసానంగా మార్కెట్‌లో టొమాటోల ధర పెరిగింది. ధరల పెరుగుదలను నివారించేందుకు ప్రభుత్వం తన వినియోగాన్ని తగ్గించుకోవాలి. ప్రస్తుతం ప్రజల నుంచి రూ.100 మేరకు డిమాండ్ తగ్గిపోతే అదే సమయంలో రూ.120 ప్రభుత్వ వినియోగంలో పెరుగుదల సంభవిస్తుంది. దీన్ని తలకిందులు చేయవలసిన అవసరముంది. ప్రభుత్వం నుంచి రూ.100 మేరకు డిమాండ్ తగ్గించడంతో పాటు అదే సమయంలో ప్రజల రూ.100 వినియోగంలో పెరుగుదల సాధించాలి. ఇది జరిగినప్పుడు మాత్రమే మార్కెట్‌లో మొత్తం డిమాండ్‌లో ఎటువంటి మార్పు ఉండకపోవడంతో పాటు ధరలు నిలకడగా ఉంటాయి. ఇదే సమయంలో ప్రజలకు సంక్షేమాన్ని సమకూర్చాలి. ప్రజల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం కదా. ప్రభుత్వ వినియోగంలో పెరుగుదల ప్రజల సంక్షేమాన్ని మరో విధంగా దెబ్బ తీస్తోంది. ప్రభుత్వ డిమాండ్‌ను బడా కంపెనీలు మాత్రమే తీర్చగలుగుతున్నాయి. ఉదాహరణకు హైవేల నిర్మాణానికి అవసరమైన సరుకులను భారీ వస్తువుల తయారీదారులు, ఉక్కు ఫ్యాక్టరీల నుంచి కొనుగోలు చేయవలసి ఉంటుంది. ఈ డిమాండ్‌లో కొంత భాగం వాస్తవంగా విదేశాలకు లబ్ధిని సమకూరుస్తుంది. భారీ నిర్మాణ పరికరాల దిగుమతి ఇందుకొక ఉదాహరణ. ఈ దిగుమతుల వల్ల దేశంలో ఉత్పత్తి కార్యకలాపాలు తగ్గిపోతున్నాయి. ఫలితంగా ఆర్థికాభివృద్ధి తగ్గి, ప్రజలకు ఉద్యోగాలూ తగ్గిపోతున్నాయి. ఈ వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తన వ్యయాలను తగ్గించుకుని, ప్రజలకు మరింత నగదును బదిలీ చేయాలి. వైభవోపేత నిర్మాణాలకు వ్యయపరుస్తున్న ధనాన్ని సామాన్యులకు బదిలీ చేస్తే వారి కొనుగోలు సామర్థ్యం పెరుగుతుంది. ఆహార సామగ్రి, వస్త్రాలు మొదలైన వాటి కొనుగోళ్ల పెరుగుదల వల్ల స్థానిక ఉత్పత్తి కార్యకలాపాలు ఇతోధికమవుతాయి. తద్వారా ధరల పెరుగుదల లేకుండానే ప్రజలకు సంక్షేమం సమకూరుతుంది. ప్రభుత్వ వినియోగం తగ్గుదల ప్రజలపై మరో సానుకూల ప్రభావానికి దారితీస్తుంది. ఆర్థిక వ్యవస్థ ఎదుగుదల సజావుగా ఉందనే విశ్వాసం ప్రజల్లో నెలకొనడమే ఆ అనుకూల ప్రభావం. ఆర్థిక వ్యవస్థ పురోగమన బాటలో ఉందని విశ్వసించినప్పుడు ప్రజలు తమ ఆదాయాలను మరింతగా ఖర్చుపెట్టడానికి సిద్ధమవుతారు. 1960 దశకంలో దేశం కరువు కాటకాలతో విలవిలలాడుతున్నప్పుడు ప్రతి పౌరుడు ఒక రోజు ఉపవాసం ఉండాలని నాటి ప్రధానమంత్రి లాల్ బహదూర్‌శాస్త్రి పిలుపునిచ్చారు. ఆయన స్వయంగా ఆ ఆదర్శాన్ని పాటించారు. ఆసేతు హిమాచలం అశేష ప్రజలు శాస్త్రిని అనుసరించారు. ఫలితంగా ఆహారధాన్యాల వినియోగంలో తగ్గుదల స్పష్టంగా కనిపించింది. ప్రజలు తమ ఆదాయాలను పొదుపు చేయకుండా ఖర్చు చేయాలని ప్రభుత్వం భావిస్తే ఆర్థిక వ్యవస్థ పరిస్థితి సజావుగా ఉందనే నమ్మకాన్ని వారిలో నెలకొల్పి తీరాలి. ప్రభుత్వాధికారులకు ఎస్‌యువిలు సమకూర్చేందుకు రుణం తీసుకోవడంవల్ల అదెలా సాధ్యమవుతుంది? పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం అగ్ర ప్రాధాన్యమివ్వాలి. వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని నిరుత్సాహపరచి ప్రజారవాణా వ్యవస్థను మరింతగా ఉపయోగించుకోవడాన్ని ప్రోత్సహించాలి. మన నదులు, అడవులను సంపూర్ణంగా సంరక్షించాలి. ఇది జరిగినప్పుడు మాత్రమే పర్యావరణ విధ్వంసం తగ్గిపోవడంతో పాటు ధరల పెరుగుదల అదుపు చేయడం సాధ్యమవుతుంది.

# యోగీ సర్కార్‌కే మళ్లీ అధికారం!




అయోధ్య. అభిరాముడు అవతరించిన నెలవు. ఈ పట్టణంలోని హనుమాన్ గఢి ఆలయం నుంచి రామ జన్మభూమి క్షేత్రానికి వెళ్లే ఒక సన్నని సందులోని స్థానిక దుకాణదారులు దుఃఖభరితులై ఉన్నారు. కారణమేమిటి? అయోధ్యను వైభవోజ్వలంగా నవీకరించేందుకు పట్టణ పురపాలక సంఘం సంకల్పించింది. ఇందులో భాగంగా చేపట్టనున్న రోడ్ల వెడల్పు కార్యక్రమంలో ప్రస్తావిత ఇరుకు బాటలోని దుకాణాలను కూల్చివేయాలని పురపాలక సంఘం నిర్ణయించింది. 'ఇక్కడ మేము దశాబ్దాలుగా ఉన్నాము. ఇప్పుడు ఇటువంటి నిర్ణయాన్ని మమ్మలను సంప్రతించకుండానే తీసుకున్నారని ఒక దుకాణదారుడు వాపోయాడు. సరే, ఇంతకూ మీరు ఎవరికి ఓటు వేస్తారని ఆ వ్యాపారిని నేను ప్రశ్నించాను. 'ఓట్ తో బీజేపీ కొ పడేగా సర్, విథౌవుట్ మోదీజీ, యోగీజీ ఇక్కడ రామాలయం ఉండేదే కాదు. ఆస్త (విశ్వాసం) భీ ఇంపార్టెంట్ హై!' అని ఆ దుకాణదారుడు అమోఘంగా ప్రతిస్పందించాడు. పల్లెసీమ. కాన్పూర్‌కు సమీపంలో ఉన్న ఒక గ్రామంలో గరమ్ చాయ్‌ను ఆస్వాదిస్తూ కుర్మి కులస్తులైన రైతులతో సంభాషించాను. డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదల, దారితప్పిన పశువులతో తమ పంట పొలాలకు వాటిల్లుతున్న నష్టాల గురించి ఆ గ్రామీణులు తల్లడిల్లిపోతున్నారు. 'మెహంగాయీ బఢ్ గయా హై' అంటూ వారు ఒక నిట్టూర్పు విడిచారు. అయితే వెన్వెంటనే తమ ఓటు బీజేపీకేనని స్పష్టంగా చెప్పారు. 'యోగీజీ ప్రభుత్వం చాలా నెలలుగా మాకు నిత్యావసర సరుకులను ఉచితంగా ఇస్తుందని' వారు సంతోషంగా చెప్పారు. సరే, ఆ ఉచిత రేషన్ ప్యాకెట్లపై ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి బొమ్మలు విధిగా ఉంటాయనే విషయాన్ని మీకు ప్రత్యేకంగా చెప్పాలా? లక్నో. ఒక ఫుడ్ బజార్‌లో పలువురు యువజనులతో ఎన్నికల పరిణామాలపై మాటా మంతీ జరిపాను. నగరంలో ఉద్యోగావకాశాలు కొరవడడంతో తాము చాలా ఇబ్బందులు పడుతున్నామని వారు అంగీకరించారు. 'నేను ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను. అయితే ఇక్కడ లక్నోలో ఒకే ఒక్క హెచ్‌సిఎల్ క్యాంపస్ మాత్రమే ఉంది. అదీ అఖిలేశ్ యాదవ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏర్పాటు చేసిందేనని' ఒక యువతి మెల్లిగా సణిగింది. మరి మీ ఓటు ఎవరికి వేస్తారని యథాలాపంగా ప్రశ్నించాను. 'అఖిలేశ్‌కు రాష్ట్రాభివృద్ధి విషయమై ఒక దార్శనికత ఉంది. అయితే యోగీ ప్రభుత్వానికి మరొక అవకాశం ఇచ్చేందుకు నేను సుముఖంగా ఉన్నాను. ఆయన పాలనలో కనీసం మహిళా భద్రత బాగా మెరుగుపడింది. సాయంత్రం 7 గంటల తరువాత నగరంలో ఎక్కడికైనా నిర్భయంగా వెళ్లగలుగుతున్నాను' అని ఆ యువతి సమాధానమిచ్చింది. దేశంలో జనసంఖ్యలోను, రాజకీయ ప్రభావశీలతలోనూ ప్రథమ స్థానంలో ఉన్న ఉత్తరప్రదేశ్ ఒక వైరుధ్యాల పుట్ట. మధ్య యూపీలోని అవధ్ ప్రాంతంలో విస్తృతంగా పర్యటిస్తున్నప్పుడు ఆ వైరుధ్యాలు నన్ను బాగా కలవరపెట్టాయి. 1990 దశకపు సంక్షుభిత పరిస్థితులకు ప్రస్తుత వాతావరణం భిన్నమైనది. ఆనాడు మండల్, కమండల్ రాజకీయాలు ఘర్షించుకున్నాయి. కుల 'సమరాలు' ఒక ఉన్మాదపూరిత అభినివేశంతో జరిగిన రోజులవి. ఇప్పుడూ, కొవిడ్ మహమ్మారి కల్పించిన గడ్డు రోజులను అధిగమించినప్పటికీ ఆ కష్టకాలం బాధాకర అనుభవాలు అనేకానేక మంది మనసులను మెలిపెడుతూనే ఉన్నాయి. అయితే వాటి తాలూకు ఆందోళన ఇంకా ఆగ్రహంగా పరిణమించలేదు. ఇప్పటికైతే అటువంటి పరిస్థితి లేదని కచ్చితంగా చెప్పవచ్చు. పశ్చిమ యూపీ (కొత్త సాగుచట్టాలపై రైతుల ఆందోళన గుర్తుంది కదా)లో మినహా రాష్ట్రంలో ఎల్లెడలా ఒక సంయమన వాతావరణం కనిపిస్తోంది. యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వ పాలనపై చాలామందికి భ్రమలు తొలగిపోయాయి. ఇదేమిటని అనేక మంది నిరుత్సాహపడుతున్నారు. అయినా అత్యధికుల రాజకీయ ప్రాధాన్యాలు విస్పష్టంగా ఉన్నాయి. మరింత స్పష్టంగా చెప్పాలంటే ఆయన ప్రభుత్వమే మళ్లీ అధికారానికి రావాలని చాలా మంది కోరుకుంటున్నారు. ఈ వైరుధ్యాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? రాజకీయ ప్రత్యామ్నాయాలు కొరవడడమే ఆ వ్యతిక్రమానికి మొదటి కారణం. పదిహేనేళ్ల క్రితం గణనీయమైన మెజారిటీతో అధికారంలోకి వచ్చిన మాయావతి నేతృత్వంలోని బీఎస్పీ ఇప్పుడు విచ్ఛిన్నమైపోతోంది. కేవలం జాతవ్ ఓటర్లు మాత్రమే మాయావతికి ఇప్పుడు మద్దతునిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తాను కూరుకుపోయిన రొంపి నుంచి బయటపడేందుకు ప్రియాంక గాంధీ వాద్రా నేతృత్వంలో శతవిధాల ప్రయత్నిస్తోంది. అయితే దశాబ్దాల సంస్థాగత సోమరితనం, కొద్ది నెలల ప్రయత్నాలతో వదిలిపోతుందా? ఇక మిగిలింది అఖిలేశ్ యాదవ్. బీజేపీ మహాశక్తికి దీటుగా ఎదురొడ్డి నిలిచిన చివరి నాయకుడు. కులాల ప్రాతిపదికన ఉనికిలోకి వచ్చిన వివిధ చిన్న చిన్న రాజకీయ పార్టీలతో పొత్తు కుదుర్చుకోవడం ద్వారా సమాజ్‌వాదీ పార్టీకి కొత్త వైభవాన్ని సమకూర్చేందుకు అఖిలేశ్ ప్రయత్నిస్తున్నారు. తద్వారా సంప్రదాయక ముస్లిం-యాదవ్ సామాజిక కూటమికి ఉన్న పరిమితులను ఆయన గుర్తించారని చెప్పవచ్చు. విశాల ప్రజానీకం మద్దతుతో మాత్రమే అధికారాన్ని కైవసం చేసుకోగలుగుతామనే సత్యాన్ని ఆయన ఎట్టకేలకు గ్రహించారు. గత ఏడేళ్లుగా యూపీలో సామాజిక పునర్నిర్మాణానికి బీజేపీ తన రాజకీయ చతురతతో చేసిన కృషి ఆ వైరుధ్యానికి రెండో కారణం. యాదవేతర ఓబీసీలకు ప్రాధాన్యమివ్వడం ద్వారా రాష్ట్రంలో ఒక కొత్త అధికార వ్యవస్థను సృష్టించడంలో బీజేపీ సఫలమయింది. ఇప్పుడు ఈ కొత్త సామాజిక శక్తులే బీజేపీకి దన్నుగా ఉన్నాయి. నాయకత్వం విషయంలో సంప్రదాయ అగ్ర కులాల కులీన శ్రేణులకు, నూతన సామాజిక శక్తులకు మధ్య తీవ్ర పోటీ ఉన్నప్పటికీ బీజేపీ సామాజిక ప్రాతిపదికలు దాని ప్రత్యర్థులకు ఉన్నవాటి కంటే చాలా విశాలమైనవని స్పష్టంగా చెప్పవచ్చు. మూడో కారణం మోదీయోగీ ప్రభుత్వాలు అమలుపరిచిన సంక్షేమ కార్యక్రమాలు. వీటి ఫలితంగా అవి నిస్సందేహంగా పేదల అనుకూల ప్రభుత్వాలు అనే ప్రతిష్ఠను సముపార్జించుకున్నాయి. ధరల వ్యతిరేకత, పార్టీ ఎమ్మెల్యేలపై నియోజకవర్గాల స్థాయిలో ఎదురవుతున్న వ్యతిరేకతను ఆ సంక్షేమ కార్యక్రమాల ఆసరాతో అధిగమించేందుకు బీజేపీకి ఎంతైనా ఆస్కారముంది. ఉదాహరణకు 2019 ఫిబ్రవరిలో మోదీ ప్రభుత్వం ప్రారంభించిన పిఎమ్‌కిసాన్ పథకాన్నే తీసుకోండి. ప్రతి రైతుకు ఏడాదికి రూ. 6000 చొప్పున సమకూర్చే ఈ సంక్షేమ పథకం లబ్ధిదారులు యూపీలో రెండున్నర కోట్ల మందికి పైగా ఉన్నారు. ఇంకా నగదు బదిలీ, ఉచిత రేషన్ ఇత్యాది సంక్షేమ పథకాలు బీజేపీని సామాన్య ప్రజలకు మరింతగా సన్నిహితం చేశాయి. నాలుగో కారణం మీడియా కథనాలు. కొవిడ్ రెండో ఉధృతి కాలంలో 'శవ వాహిని గంగ'కు సంబంధించిన వార్తలకు ప్రాధాన్యం లభించకుండా చేయడంలో యోగి ప్రభుత్వం సఫలమయింది. అలాగే ప్రభుత్వ నిర్మాణ శాఖ కాంట్రాక్టుల విషయంలో చోటుచేసుకున్న అవినీతి వ్యవహారాలు అంతగా బయటకు పొక్కకుండా చేయగలిగింది. లఖీమ్‌పూర్ ఖేరీలో రైతులపైకి వాహనాన్ని నడిపి పలువురి మృతికి కారణమయిన కేంద్రమంత్రి కుమారుడిని అరెస్ట్ చేసేందుకు యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం వెనుకాడలేదు. తద్వారా నేరానికి పాల్పడినవారు సొంత పార్టీ వారయినప్పటికీ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామనే సందేశాన్ని యోగీ సర్కార్ ప్రజలకు పంపింది. అయితే నిర్భయంగా వార్తలు రాసిన పాత్రికేయులపై కఠిన చర్యలకు పాల్పడటం ద్వారా యూపీ ప్రభుత్వం మీడియాలో ఒక భయపూరిత వాతావరణాన్ని నెలకొల్పిందనేది ఎవరూ విస్మరించకూడని వాస్తవం. ప్రజల మద్దతును సాధించుకోవడంలో హిందుత్వ భావజాలం బీజేపీకి ఒక గట్టి ఆలంబనగా ఉంది. మతపరమైన భావోద్వేగాలతో చాలా మంది బీజేపీ వైపు ఆకర్షితులయ్యారు. అయితే నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిత్వ కాలంలో గుజరాత్‌లో జరిగినట్టుగానే ఇప్పుడు యూపీలోనూ ఆ భావజాలం మత విద్వేషాలకు, మతతత్వ అల్లర్లకు కారణమవుతోంది. యోగి ఆదిత్యనాథ్ వివాదాస్పద '80:20' వ్యాఖ్య కేవలం ఉద్రేకపూరిత పరిస్థితులను సృష్టించడానికి మాత్రమే ఉద్దేశించింది కాదు. 'హిందువుల ప్రయోజనాల పరిరక్షకుడు'గా తనకు ఉన్న పేరు ప్రతిష్ఠలను మరింతగా పటిష్ఠం చేసుకునేందుకే ఆయన ఆ వ్యాఖ్య చేశారన్నది స్పష్టం. నిస్సిగ్గుగా ఒక మతం వారిని తెగనాడుతూ మరొక మతం వారిని ప్రస్తుతించడం ఆదిత్యనాథ్ నిత్య వ్యాపకాలలో ఒకటి. గత ప్రభుత్వ హయాంలో ముస్లింలను 'బుజ్జగించేందుకు' జరిగిన ప్రయత్నాలకు ప్రతిస్పందనగానే యోగి ఆదిత్యనాథ్ గత ఐదేళ్లుగా తరచు హిందూ మత ఆధిక్యత గురించి వక్కాణిస్తున్నారని ఆయన మద్దతుదారులు వాదిస్తున్నారు. అయితే రాజ్యాంగం నిర్దేశించిన వివక్షారహిత రాజకీయ సంప్రదాయాలకు కట్టుబడిన వారు ఈ వాదనతో ఎంతమాత్రం ఏకీభవించడం లేదు. శాంతిభద్రతల పరిరక్షణలో కఠినంగా వ్యవహరించాలన్న ఆదిత్యనాథ్ ఆదేశాన్ని కూడా ముస్లిం వ్యతిరేకత కోణం నుంచే చాలా మంది చూస్తున్నారు. 'ముస్లిం' గ్యాంగ్‌స్టర్‌లను లక్ష్యంగా చేసుకునేందుకు శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో యోగి కఠిన వైఖరి చూపుతున్నారని చాలామంది భావిస్తున్నారు. నరేంద్ర మోదీ, యోగి ఆదిత్యనాథ్‌లు అత్యధిక ఓటర్ల మనస్సుల్లో సుప్రతిష్ఠితమై ఉన్నారు. వారు మాత్రమే తమ ప్రయోజనాలను కాపాడగలరని ప్రగాఢంగా విశ్వసిస్తున్న ఓటర్లు గణనీయమైన సంఖ్యలో ఉన్నారు. ముఖ్యంగా మహిళా ఓటర్లు కులాలకు అతీతంగా ఆ ఇరువురికి సంపూర్ణ మద్దతునిస్తున్నారు. మోదీ, యోగీల పట్ల ఈ ఆరాధనాభావాన్ని విడనాడేందుకు యూపీ ఓటర్లలో అత్యధికులు సుముఖంగా లేరన్నది ఒక వాస్తవం. అయితే ఈ భక్తి శ్రద్ధలు పూర్తిగా కొనసాగుతాయా అనేది నిశ్చితంగా చెప్పలేము కానీ ప్రస్తుతానికి మటుకు ఉత్తరప్రదేశ్ ఓటర్లు బీజేపీ పాలన పట్ల అనేక అభ్యంతరాలతోనే అయినప్పటికీ సంతృప్తిగా ఉన్నారు.

# తల వస్త్రం - రాజకీయ అస్త్రం

ఉత్తర భారతంలోని ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసం భారతీయ జనతాపార్టీ కర్ణాటకలో హిజాబ్ చిచ్చు రాజేసిందని గమనించాలి. దక్షిణాదిలో తమ ఏలుబడిలో ఉన్న ఏకైక రాష్ట్రం కర్ణాటకలో పొగబెడితే అది ఎలాగూ దేశమంతా విస్తరించి తమకు మేలు జరుగుతుందని బిజెపి పథకం. ఒక దెబ్బకు రెండు పిట్టలన్నట్లు, బిజెపి దీనిద్వారా రెండు ప్రయోజనాలు సాధించదలచింది. రెండు వర్గాల మధ్య చిచ్చుపెట్టి ఎన్నికల్లో లబ్ధి పొందడం ఒకటైతే, బడుగు బలహీనవర్గాల పిల్లలను చదువుకు దూరం చేయడం రెండవది. అభం శుభం తెలియని విద్యార్థులు, యువకులకు అప్పటికప్పుడు కాషాయ కండువాలు మెడలో వేసి పిల్లల భవిష్యత్తును, ఈ దేశ సమగ్రతను ఏం చేయాలనుకుంటున్నారో అర్థం కావడంలేదు. నిజానికి ఇప్పుడు అందరూ భావిస్తున్నట్లు హిజాబ్ సంప్రదాయం కేవలం, ముస్లింలతోనే ముడిపడి లేదు. అంతకంటే శతాబ్దాల ముందు నుంచే వేరువేరు రూపాల్లో ఈ సంప్రదాయం కొనసాగుతోంది. గ్రీకు, బైజాంటియన్, అస్సీరియన్ తదితర నాగరికతల్లో కూడా ఇది రకరకాల రూపాల్లో మనకు కనిపిస్తుంది. ముఖం వరకు, పొట్ట వరకు, లేక కేవలం తల వరకు మాత్రమే ముసుగులు ధరించడం... ఇలా రకరకాల రూపాల్లో ఈ సంప్రదాయం కొనసాగింది. మన దేశంలో కూడా మొన్న మొన్నటివరకు కులీన కుటుంబాల్లో, ముఖ్యంగా జమీందారీ కుటుంబాల్లో కొనసాగిన పరదా పద్ధతి ఒకరకంగా ఇందులో భాగమే.. ఇప్పటికీ చాలాచోట్ల ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాల్లో ఏదో ఒక రూపంలో ఈ సంప్రదాయం కొనసాగుతునే ఉంది. భర్తకు, ఇంట్లోని కొంతమంది పురుషులకు తప్ప, బయటి పురుషులకు ముఖం, వెంట్రుకలు, ఇతర భాగాలు కనిపించకూడదనేదే ప్రధాన ఉద్దేశం. అయితే ఇది ఒక సమూహానికి చిహ్నంగానూ స్థిరపడిపోయింది. పరదా వేసుకున్న మహిళలపై వేధింపులు ఉండవనే ఉద్దేశ్యంతో కూడా చాలామంది దీన్ని పాటిస్తారు. ఖురాన్ గ్రంథంలో పరదా ప్రస్తావన మనకు కనిపిస్తుంది. నూర్ సూరా, అహెజాబ్ సూరాల్లో పరదా ప్రస్తావన స్పష్టంగా ఉంది. గోప్యంగా ఉంచదగిన శరీర భాగాలను గోప్యంగానే ఉంచాలని, దానికోసం తల, మెడ, వక్షభాగం వస్త్రంతో కప్పుకోవాలని ధర్మం చెబుతోంది. చెడు చూపుల నుంచి, వేధింపుల నుంచి రక్షణకు, గౌరవభావంతో చూడడానికి ఇదొక ఉత్తమ విధానమన్నది ఖురాన్. దేశంలో హిజాబ్ ఒక్కటే సమస్య కాదు. అందరికీ నాణ్యమైన విద్య, వైద్యం కావాలి.. ఉపాధి కావాలి.. ఉద్యోగాలు కావాలి.. జీవికకు భద్రత కావాలి.. ప్రాణాలకు రక్షణ కావాలి. 'బేటీ పఢావో.. బేటీ బచావో' అని, 'సబ్ కా సాత్... సబ్ కా వికాస్... సబ్ కా విశ్వాస్' అని బొంకిన వాగ్దానాల నుంచి ప్రజల దృష్టి మరల్చి, ప్రభుత్వ పాఠశాలల్లో అంతంత మాత్రమైనా చదువుకుంటున్న బడుగు బలహీనవర్గాల పిల్లలను విద్యకు దూరం చేసి, ఐదు రాష్ట్రాల్లో జరిగే ఎన్నికల్లో లబ్ధి పొందాలని, అధికార పీఠాన్ని సుస్థిరం చేసుకోవాలని పాలకపక్షం ఇంతటి దుర్మార్గానికి తెరలేపింది. తలపై వస్త్రాన్నే రాజకీయ అస్త్రంగా మార్చుకున్న వారిని ఏమనాలో అర్థం కావడం లేదు.

## ప్రజారోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



భీమవరం, ఫిబ్రవరి 25 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రజారోగ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో 3లక్షల 14 వేల రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను 16 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో లేని వ్యాధులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా వైద్యం అందజేస్తున్నామని ప్రజలు ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు వెళ్ళినప్పుడు ఈ పథకంపై అవగాహన కల్పించుకోవాలని అన్నారు. కొన్ని కార్పొరేట్ ఆసుపత్రులు ఆరోగ్యశ్రీలో ఉన్న వ్యాధులకు కూడా ఆరోగ్యశ్రీలో లేనట్లు చెబుతూ బాధితులవద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలుస్తుందని కావున ప్రజలు ఆరోగ్యశ్రీలో ఉన్న వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఆరోగ్యశ్రీలో ఉన్న వ్యాధులకు సంబంధించి ప్రభుత్వం ఎంపిక చేసిన కార్పొరేట్ ఆస్పత్రులకు వెళ్లి ఉచితంగా వైద్యం చేయించుకోవాలని ఒకవేళ డబ్బులు ఖర్చుచేసి వైద్యం చేయించుకుంటే అటువంటి వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం వర్తిస్తుందని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకానికి ముఖ్యమంత్రి జగన్ వేల కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నారని శాసనసభ్యులు తెలిపారు.

## రాజమండ్రి ఎంపీ కార్యాలయం నందు వచ్చిన ప్రజలను, నాయకులను, అధికారులను కలసిన ఎంపీ భరత్...



రాజమండ్రి :ప్రజాపాలన ప్రతినిధి : రాజమండ్రి స్థానిక ఎంపీ కార్యాలయం నందు వచ్చిన వారందిరిని కలసి మాట్లాడిన రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు, వైస్సార్సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్ శ్రీ మార్గాని భరత్. వచ్చిన ప్రతీ అర్జీని పరిశీలించి పరిష్కరించిన ఎంపీ భరత్,సి.ఎం.ఆర్.ఎఫ్. అర్జీలకు వెంటనే తన ఎంపీ లెటర్ జతచేసి తాడేపల్లి కు పంపవలసిందిగా తన వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన జాబ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీమతి సుమలత ఎంపీ భరత్ ను మర్యాదకపూర్వకముగా కలసి రాబోయే రోజులలో నిరుద్యోగ యువతీ యువకులకు ట్రైనింగ్ మరియు ప్లేస్మెంట్స్ వచ్చే విధముగా ప్రణాళికలను తయారు. చేస్తున్నామని, జాబ్ మేళాలు రాజమండ్రి లో నిర్వహిస్తే రాజమండ్రి చుట్టుపక్కల గల నిరుద్యోగ యువతకు మేలు జరుగుతాది అని ఎంపీ భరత్ తెలిపారు. రూరల్ మండల పరిషత్ అధికారిణి రత్నకుమారి, ఎంపీ భరత్ ను కలసి రూరల్ నియోజక వర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హద్దు మీరితే నగర బహిష్కరణ



రాజమహేంద్రవరం :ప్రజాపాలన ప్రతినిధి : నగరంలో రౌడీ షీటర్ల ఆగడాలు పెచ్చుమీరుతోన్న నేపథ్యంలో శుక్రవారం స్థానిక రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా ఎస్పీ శ్రీ ఐశ్వర్య రస్తోగి ఆదేశాల మేరకు అర్బన్ జిల్లా పరిధిలో రౌడీ షీటర్లలు, బ్లేడ్ బ్యాచ్ వ్యక్తులకు అర్బన్ జిల్లాలోని సెంట్రల్ జోన్ పరిధిలో డిఎస్పీ శ్రీ జె.వి సంతోష్.,సౌత్ జోన్ పరిధిలోడిఎస్పీ కుమారి యం.శ్రీలత., ఈస్ట్ జోన్ పరిధిలో అడిషనల్ ఎస్పీ శ్రీ ఎ.టి.వి.రవికుమార్ మరియు నార్త్ జోన్ పరిధిలో డిఎస్పీ శ్రీ కె.వెంకటేశ్వర రావు మరియు సి.ఐలు, యస్.ఐల సమక్షంలో తమ పోలీసు స్టేషన్ పరిదిలో ఉన్న ముఖ్యమైన రౌడీ షీటర్లలు మరియు బ్లేడ్ బ్యాచ్ వ్యక్తులను పిలిచి వార్నింగ్ ఇచ్చారు. రౌడీ షీటర్లలు మరియు బ్లేడ్ బ్యాచ్ వ్యక్తులు తమ ప్రవర్తన మార్చుకోవాలని సూచించారు. చట్టాన్ని అతిక్రమించి నేరాలు, దౌర్జన్యాలు, అక్రమాలు, బెదిరింపులకు సంబంధించి ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని గట్టిగా హెచ్చరించారు. వారు ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన, దౌర్జన్యాలు, సెటిల్మెంట్లకు పాల్పడిన వారిని ఉపేక్షించేది లేదని, అట్టి వారిని నగర బహిష్కరణ చేయడానికి కూడా వెనకాడమని తెలియజేసినారు అంతే కాకుండా, తమ పరవర్తన మార్చుకొనని వ్యక్తులపై (పీడీ యాక్ట్ ప్రేవెంటివ్ డిటెన్షన్ యాక్ట్) క్రింద కేసులు నమోదు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## గ్రామ ప్రదమ పౌరులకు గుర్తింపేది: సందిపూడి సర్పంచ్ ఆవేదన



ఆలమూరు (ప్రజాపాలన ప్రతినిధి) : గ్రామ సర్పంచ్ లేకుండానే గ్రామములో వైస్సార్సీపీ నాయకులు సంక్షేమ పథకాలను పంపిణి చేస్తున్నరని సందిపూడి గ్రామ సర్పంచ్ తోట భవాని వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రొటోకాల్ పాటించకుండా రాజ్యాంగ బద్దంగా గెలిచిన వారిని కనీస సమాచారం ఇవ్వకుండా అవమాన పరిచే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇంత జరుగుతున్నా ఉన్నత అధికారులకు స్థానిక ఎమ్మెల్యే వారికి తెలియడం లేదా, లేకపోతే వారికి తెలిసే ఇదంతా జరుగుతుందా అని ప్రశ్నించారు. మేము అందరినీ గౌరవించుకుంటూ వెళుతున్నా సరే ప్రతీ విషయములో మమ్మల్ని తగ్గించే విధంగా ఇలాంటి తప్పుడు చర్యలు చేస్తున్నరన్నారు.దీనిపై సమాధానం వచ్చేవరకు న్యాయపోరాటానికైనా సిద్ధపడతామన్నారు.

## లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



పెనుగంచిప్రోలు ఫిబ్రవరి 25 ప్రజాపాలనప్రతినిధి: గ్రా మంలో లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ జోసెఫ్ పాల్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతి ధిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ జగ్గయ్యపేట శా సనసభ సభ్యులు సామినేని ఉదయభాను పాల్గొని కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అ యనమాట్లాడుతూ పెనుగంచి ప్రోలు పట్టణంలో ప్ర జలకు స్వచ్ఛందంగా సేవలు అందించేందుకు లైఫ్ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రారంభించడం అభినందనీయమ ని, ఇటువంటి మంచి కార్యక్రమంలో పాల్గోనడం సం తోషంగా ఉందని, పేదలకు సేవ చేయాలి అనే ఉద్దే శ్యం రావడమే చాలా గొప్ప కార్యంఅని,ఈ సంస్థ ద్వా రా రాబోయే రోజుల్లో మరిన్ని సేవ కార్యక్రమాలు జర గాలని, దానికి సంస్థ నిర్వాహకులు గట్టిగా ప్రయత్నం చేయాలని, వారికి ఎటువంటి సహయం కావాలన్న త ప్పకుండా మమ్మల్ని సంప్రదించవచ్చు అని,సేవ చే యాలన్న లక్ష్యం తో ముందుకు వచ్చిన లైఫ్ చారిట బుల్ ట్రస్ట్ వారికి ప్రత్యేక అభినందనలు అని అలాగే ఈ ట్రస్ట్ వారికి నావంతుగా 25వేల రూపాయలు స హాయం అందిస్తున్నని అలాగే ఆశ్రయం లేని వృద్ధుల కు ఈ ట్రస్టు ద్వారా ఆశ్రయం కల్పించే ఏర్పాటు చే యాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చెర్మెన్ తన్నీరు నాగేశ్వరరావు, జడ్పీటీసీ ఉట్ల నాగమణి, ఎంపీపీ మార్కాపుడి గాంధీ,సర్పంచ్ వే ల్పుల పద్మ రవి,రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బ త్తుల రామారావు, రాష్ట్ర పుసాల కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి,మండల పార్టీ అధ్యక్షులు ఉట్ల నాగేశ్వర రావు,సుబ్బాయి గూడెం సర్పంచ్ వెంకటేశ్వర్లు,మం డల సమాఖ్య అధ్యక్షురాలు రాణి,మాజీ ఎంపిపి గు డపాటి శ్రీను,మాజీ మున్సిపల్ చెర్మెన్ ముత్యల వెంక ట చలం ,మండల వైస్ఎంపిపి వాసు,పెనుగంచిప్రోలు అమ్మవారి దేవాలయ చెర్మెన్ ఇంజం కేశవరావు,మం డల ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి



నరసాపురం, ఫిబ్రవరి 25 (ప్రజాపాలన ప్రతినిధి) : నియోజకవర్గంలో మట్టి పూడిక పనులు పూర్తయిన లేఅవుట్లలో గృహ నిర్మాణాలను ప్రారంభించాలని ఇప్పటికే ప్రారంభమైన ఇండ్ల నిర్మాణాలను మరింత వేగవంతం చేయాలని శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో జగనన్న ఇండ్ల నిర్మాణాలపై గృహ నిర్మాణ శాఖ అధికారులతో నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ నియోజవర్గంలో గృహ నిర్మాణాల లేఔట్లకు సంబంధించి అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి నిధులు ఇబ్బందిలేదని అప్రోచ్ రోడ్ల నిర్మాణం వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ఇంకా లెవిలింగ్ పూర్తికాని లేఅవుట్ల పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. పూడిక పనులు పూర్తయిన లేఔట్లలో వెంటనే గృహనిర్మాణాల ప్రారంభించాలని ఆయన అన్నారు. నియోజకవర్గంలో మండలాలు వారిగా జగనన్న కాలనీలపై ప్రగతిని ఆయన ఆరా తీశారు. ప్రతిరోజూ క్షేత్ర స్థాయిలో పర్యటించి పనులు వేగవంతం చేయాలని వాతావరణం అనుకూలంగా ఉందని ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చెయ్యాలని అన్నారు. ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారికి బిల్లులను త్వరితగతిన మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని శాసనసభ్యులు అధికారులకు ఆదేశాలు జారీచేశారు. లబ్ధిదారులతో మాట్లాడి వెంటనే గృహనిర్మాణాకి బేస్మెంట్ వేసుకుని ఇండ్ల నిర్మాణం ప్రారంభించే విధంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులను ప్రోత్సహించాలని సూచించారు. కాలనీలలో పూర్తిస్థాయిలో మౌళిక సదుపాయాలు కల్పించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని, లబ్ధిదారులు ముందుకు రావాలని అధికారులు దగ్గర ఉండి పనులు వేగవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ సమీక్షలో హౌసింగ్ డి.ఈ, నరసాపురం అర్బన్, రూరల్, మొగల్తూరు రూరల్ ఏ.ఈలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## హిందూ మాదిగల అన్నదాన సత్ర వితరణ




నరసరావుపేట :ప్రజాపాలన :మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి దేవస్థానం పరిధిలోని మాతంగముని హిందూ మాదిగల అన్నదాన సత్రము నందు 5 వేల మందికి పైగా మాదిగ భక్తులకు అన్నదాన ప్రసాద వితరణను నిర్వహిస్తున్నట్లు అన్నదాన సత్రం నిర్వాహకులు జీవి.విగ్నేశ్వర స్వామి, చైర్మన్ పాలే పోగు నాగేశ్వరరావు, కార్యదర్శి అడపా రవిబాబు, కోశాధికారినూతక్కి, నాగేశ్వరరావు, న్యాయవాది మల్లెల అశోకు తెలిపారు. నరసరావుపేట విజయా రెసిడెన్సీ లో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ హాజరవుతున్నారని తెలిపారు. త్రికోటేశ్వర స్వామి వారిని దర్శించుకునే మాదిగ భక్తులు మాదిగల అన్నదాన సత్రం అన్నప్రసాద వితరణ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగల నాయకులు మానికొండ శ్రీనివాసు, జూపూడి ప్రసాదు, అట్లూరి విజయ్ కుమార్, పేరి పోగు దాస్ ప్రకాష్,కందుల హిజ్రా, పోగులూరి విజయ్ కుమార్, బొమ్ము జయరావు తదితరులు పాల్గొన్నారు.

## రాజమండ్రి మార్గాని ఎస్టేట్స్ లో చిల్డ్రన్స్ కప్ 2022 క్రికెట్ టోర్నమెంట్ సీజన్ - 3




రాజమహేంద్రవరం:ప్రతినిధి: రాజమండ్రి మార్గాని ఎస్టేట్స్ లో జరుగుతున్న చిల్డ్రన్స్ కప్ 2022 క్రికెట్ టోర్నమెంట్ సీజన్ – 3 బాలికల లిటిల్ ఛాంప్స్ ను కలసిన రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు, వైస్సార్సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్ శ్రీ మార్గాని భరత్. రాజమండ్రి నగర పరిధిలోని అన్ని పాఠశాల్లనుండి పాల్గొంటున్నారు. విద్య తో పాటు క్రీడలలో కూడా రాణించి, రాష్ట్ర మరియు దేశానికి ప్రాతినిధ్యం వహించే విధముగా ఉండాలని ఎంపీ భరత్ కోరారు. బాలికల తో పాటు ఎంపీ భరత్ క్రికెట్ ఆడి పిల్లలను ఉత్సాహపరిచారు.నేటి బాలికలు చదువులో ఎంతో రాణిస్తున్నారని, ఈ చిన్న పిల్లలు భవిష్యత్తులో మంచి స్థాయికి చేరాలి అది విద్యలో అవ్వొచ్చు లేదా క్రీడలలో కావొచ్చు అని ఎంపీ భరత్ అన్నారు.ఈ టోర్నమెంట్ నిర్వాహకులు వై.దివాకర్, కిరణరాజు, సాయిరాం ని ఎంపీ భరత్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నాలుగు కోట్లతో కబేళా నిర్మాణం: జాంపేట అహలే హదీస్ మస్జిద్ నందు ఎంపీ భరత్...



రాజమహేంద్రవరం : ప్రజాపాలన ప్రతినిధి :సుమారు 40 సంవత్సరాల నుండి అభివృద్ధి కి నోచుకోని కబేళా సమస్య పరిష్కారం చేస్తానని రాజమండ్రి అహలే హదీస్ మస్జిద్ నందు ఖురేషి సోదరులతో కలసి మాట్లాడి నాలుగు కోట్లు సాంక్షన్ చేయించిన రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు, వైస్సార్సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్ మార్గని భరత్. ఈ పవిత్రమయిన మసీదు కు వచ్చి ముస్లిం సోదరులను కలవడం చాలా ఆనందముగా ఉందని, ఈ కబేళా కు నా సహకారం ఇవ్వడానికి గల ముఖ్యకారణం నేను కూడా మీలో ఒకడు అని, ఎప్పుడు అయిన నా ముస్లిం సోదరులకు ఏ కష్టం వచ్చినా వాటిని పరిష్కరించడానికి నేను ఎప్పుడు ముందర ఉంటానని ఎంపీ భరత్ అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ కో ఆర్డినేటర్ శ్రీ చందన నాగేశ్వరావు, ఖురేషి జమాత్ మరియు కమిటీ సోదరులు హబీబుల్లా, అసదుల్లా, నిజాం వైసీపీ నాయకులు, రమీజ్, అక్రమ్, షబ్బీర్, మరియు సామజిక సంస్కర్త శ్రీ అమీర్ బాషా పాల్గొన్నారు.

## నూతన వదూవరులను ఆశీర్వదించిన నరేంద్ర వర్మ



బాపట్ల ప్రజాపాలన ప్రతినిధి : కర్లపాలెం దాస్ నగర్ లో నూతన వధూవరులైన మేకల ఎబినేజర్, భారతి లను ఆశీర్వాదిస్తున్న బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ మరియు బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు నక్కల వెంకట స్వామి మరియు మాజీ జెడ్ పిటిసి గుంపుల కన్నయ్య , మాజీ సర్పంచ్ బొద్దుకురి విజయ ,మాజీ ఎం. పి. టి సి బాజీ , గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి పిట్లరెడ్డి , కర్లపాలెం ఐటీడిపి మండల అధ్యక్షులు జానీ భాష,అజీమ్, బొట్టు రాజు,కర్లపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



బాపట్ల ప్రజాపాలన ప్రతినిధి :కర్లపాలెం మండలం పేరలి గ్రామం లో ఈ నెల 23వ తేదీన పేరలి హై స్కూల్ వెనుక 5 పూరిల్లు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరగగా బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి తన వంతు ఆర్థిక సహాయం అందజేసిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వేగేశన నరేంద్ర వర్మ మరియు బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షుడు నక్కల వెంకటస్వామి గారు,కర్లపాలెం మండల అధ్యక్షుడు ఏపూరి భూపతి రావు, మద్దిబోయిన బుల్లియ , గొర్రెముచ్చు వందనం,జోగి సురేష్, కాగిత బాబురావు, గొర్రెముచ్చు కుమార్,జోగి సామ్యూల్, ఎటగిరి కోమలయా, అంకిరెడ్డి వెంకటేశ్వర రావు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వల్లభనేని వంశీ ఆర్దిక సాయం



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి25: బాపులపాడు మండలం లోని బాపులపాడు (మహాత్మా గాంధీ నగర్) గ్రామానికి చెందిన బండారు దుర్గాప్రసాద్ రెడ్డి గారి కుమారుడు బండారు మహిధర్ రెడ్డి చెవి సంబంధించిన అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని పరిస్థితి. ఈ పరిస్థితిలో ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ దృష్టికి తీసుకువెళ్లారు. తన సొంత ఖర్చులతో గుంటూరు ఆర్. ఆర్ సూపర్ సెష్పాలిటి ఆసుపత్రిలో టెస్టులు చేయించగా అపరేషన్ కోసం 8 లక్షలు ఖర్చు అవుతుందని చెప్పారు. విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే డా.వల్లభనేని వంశీ గారు ముఖ్యమంత్రి సహాయనిధికి తన కార్యాలయం నుంచి దరఖాస్తు చేశారు. సహాయ నిధి కింద 6,00,000 /– ( ఆరు లక్షల రూపాయలు ) మంజూరు చేశారు. వైద్యానికి మరో రెండు లక్షల అవసరం. ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి లక్ష రూపాయలు తగ్గించారు. వైద్యానికి మరో లక్ష రూపాయలు కట్టాల్సి ఉంది ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి శాసనసభ్యులు వారిని కలిసి గోడుని వినిపించారు. పిల్లవాడుకి వైద్యం అత్యవసరం కావటంతో గన్నవరం శాసనసభ్యులు డా.వల్లభనేని వంశీమోహన్ స్పందించి తన సొంత నిధుల నుండి రూ. 1,00,000 /– లక్ష రూపాయలు వైద్యానికి అందజేశారు.

## వైసిపి నాయకులు అరెస్టు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి 25:గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి శ్రీకాంత్, పార్టీ నాయకులు మంత్రి పేర్ని నాని కు వినతి పత్రం ఇచ్చేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకొని టూటౌన్ పోలీస్ స్టేషన్ తరలించారు. నేడు భీమ్లా నాయక్ సినిమా విడుదల రోజు కావడంతో ఇటువంటి అవాంఛనీయ సమస్యలు తలెత్తకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. గుడివాడ టూ టౌన్ పోలీస్ కు వచ్చిన కృష్ణా జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ పరిస్థితిని పరిశీలించి, వెళ్లిపోయారు. జనసేన నేతల అరెస్టు విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కటారి ఈశ్వర్ కుమార్ పోలీస్ స్టేషన్ కు చేరుకొని, పార్టీ శ్రేణులకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా అరెస్టు చేసిన పార్టీ నాయకులను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జనసేన కార్యకర్తలతో కలిసి, మాజీ మంత్రి కటారి ఈశ్వర్ కుమార్ పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. బూరగడ్డ శ్రీకాంత్ తో పాటుగా అరెస్ట్ చేసిన జనసేన నాయకులను, పోలీసులు విడుదల చేయడంతో కటారి ఆందోళన విరమించారు. తమ సమస్యపై ప్రజాస్వామ్య పద్ధతిలో వినతిపత్రం ఇచ్చేందుకు ప్రయత్నించిన తమను అరెస్టు చేయడం దారుణమని శ్రీకాంత్ ఖండించారు.

## సినిమా థియేటర్ ప్రారంభోత్సవంలో మంత్రులు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి 25: గుడివాడ పట్టణంలో రీ మోడల్ చేసి ప్రారంభిస్తున్న జి 3 భాస్కర్ మల్టీప్లెక్స్ థియేటర్ ను మంత్రులు కొడాలి నాని, పేర్నినాని లు పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా థియేటర్ లోని స్క్రీన్ వన్ %ఎ.+.ఖీ% , స్క్రీన్ టు లో ట్రిపుల్ ఆర్ చిత్రాల ట్రైలర్స్ ను మంత్రులు ఆసక్తిగా తిలకించారు.మారుతున్న కాలానికి అనుగుణంగా, ప్రేక్షకుల అభిరుచులను దృష్టిలో ఉంచుకొని అంతర్జాతీయ స్థాయి సాంకేతిక పరిజ్ఞానంతో రూరల్ ప్రాంతమైన గుడివాడలో మల్టీప్లెక్స్ థియేటర్లు ఏర్పాటు కావడం హర్షణీయమని మంత్రులు కొడాలి నాని, పేర్ని నాని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ %ఎజం% నాగిరెడ్డి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ, గుడివాడ వైఎస్ఆర్ సీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీను, మాజీ వైస్ చైర్మన్ అడపా బాబ్జి, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ పాలేటి చంటి, వైయస్సార్ సిపి నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, %ఱశీఎ% రవి, థియేటర్ నిర్వాహకులు బన్నీవాసు, పద్మా రెడ్డి, పలువురు గుడివాడ పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయాలకూ వీడియో కాన్ఫరెన్స్ సిస్టం..



ఆత్రేయపురం (ప్రజాపాలన ప్రతినిధి ):రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ వలన ఉద్యోగుల సంఖ్య పెరిగినందువల్ల, ప్రభుత్వం ప్రతీ మండలం లో మండల పరిషత్ కార్యాలయాలకు కూడా వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యాన్ని కల్పించిందని ఆత్రేయపురం ఎంపీడీఓ నాతి బుజ్జి తెలిపారు.. దీనిలో భాగంగా ఒక్కో మండలానికి శాంసంగ్ 62 అంగుళాల స్క్రీన్ కలిగిన ఎల్ఈడీ స్మార్ట్ టీవీ, ఒక కేవీ యూపీఎస్, హై రిజల్యూషన్ కలిగిన కెమెరా, హెచ్ పీ డెస్క్‌టాప్, స్టాండ్ మరియు కేబుల్ తో కలిపి 1,64,557/ ( లక్షా అరవై నాలుగు వేల ఐదు వందల యాభై ఏడు) రూపాయల విలువ కలిగిన వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ను ప్రభుత్వం ఇచ్చిందన్నారు, ఆత్రేయపురం మండల పరిషత్ కార్యాలయానికి కూడా ఈ సిస్టం వచ్చిందనీ, ఇంకా కాన్ఫరెన్స్ లింక్ ఇవ్వాల్సి ఉందన్నారు.. ఇప్పటివరకూ తాహశీల్దార్ కార్యాలయాలలో మాత్రమే వీడియో కాన్ఫరెన్స్ సిస్టం అందుబాటులో ఉ దనీ, ఇప్పుడు పెరిగిన ఉద్యోగుల సంఖ్య రీత్యా మండల పరిషత్ కార్యాలయాలకు కూడా ఈ సౌకర్యం కల్పించడం పట్ల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## 22వ వార్డు సమస్యల పై మున్సిపల్ డి.ఈ కు వినతి పత్రం



చిలకలూరిపేట:(ప్రజా పాలన)స్థానిక 22 వ వార్డు యందు గాంధీ పేట లో గల 1వ లైన్ లో గల పాత విజయ బ్యాంక్ వెనుక రోడ్డుకు కల్వర్టు మరియు స్ట్రీట్ లైట్స్ లేక వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వార్డు ప్రజలు స్థానిక కౌన్సిలర్ కూనల ప్రమీల దృష్టికి సమస్యను తీసుకు రావడం జరిగిందని,ఆమె తక్షణమే స్పందించి శుక్రవారం పట్టణ మునిసిప ల్ ఇన్ ఛార్జ్ కమిషనర్ గా ఉన్నటువంటి షేక్ రహీం (డి.ఈ) కు వినతి పత్రం అందజేయడం జరిగింది. కల్వర్టు మరియు స్ట్రీట్ లైట్స్ ల నిర్మాణం లేక వార్డు ప్రజలు పడుతున్న ఇబ్బందులు గురించి వారి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలని కోరారు. సదరు కల్వర్టు మరియు స్ట్రీట్ లైట్స్ నిర్మాణం పై వార్డు ప్రజలు కౌన్సిలర్ దృష్టికి తీసుకువెళ్లగా ఆమె స్పందించిన తీరు అభినందనీయమని వార్డు ప్రజలు కొనియాడారు. వినతి పత్రం అందజేసే కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు షేక్ అజారుద్దీన్, బెజ్జం రవి, వార్డు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఉక్రెయిన్ లో చిక్కుకున్న భారతీయులను తీసుకురండి



చిలకలూరిపేట: (ప్రజా పాలన)ఉక్రెయిన్ లో చిక్కుకుపోయిన విద్యార్థులను భారత్ కు రప్పించే ప్రయత్నాలు చేయాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ లీగల్ సర్వీసు కౌన్సిల్ వర్కింగ్ ఛైర్మన్ ఓరుగంటి సుబ్బారావు కేంద్ర ప్రప్రభుత్వాన్ని కోరారు.ఈ మేరకు ఆయన విదేశాంగ మంత్రి కి పత్రికల ద్వారా విజ్ఞప్తి చేశారు. రెండు రాష్ట్రాలకు చెందిన తెలుగు విద్యార్థులతో పాటు భారత దేశానికి చెందిన సుమారు 24000 మంది విద్యార్థులు ఉక్రెయిన్ లో చిక్కుకుపోయారని, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ లీగల్ సర్వీసు కౌన్సిల్ వర్కింగ్ ఛైర్మన్ ఓరుగంటి సుబ్బారావు పేర్కొన్నారు. 4 వేల మంది విద్యార్థులు...దాదాపు నాలుగువేల మంది తెలుగు విద్యార్థులు అక్కడ చిక్కుకుపోయి ఉన్నారని, వారిని త్వరగా భారత్ కు తీసుకు వచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఓరుగంటి సుబ్బారావు కోరారు. కీవ్, ఒడెస్సా వంటి పట్టణాల్లో తిండి, నీరు దొరకక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, వారికి తక్షణం ఆహార సదుపాయాలను కల్పించాలని కోరారు. కరోనా సమయంలో ఇతర దేశాల నుంచి భారతీయులను తీసుకు వచ్చినట్లే ఇప్పుడు కూడా ఉక్రెయిన్ నుంచి భారతీయులను తీసుకురావాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ లీగల్ సర్వీసు కౌన్సిల్ వర్కింగ్ ఛైర్మన్ ఓరుగంటి సుబ్బారావు కోరారు.

## జిల్లాకేంద్రం కోరుతూ గోదావరి మాతకు పాలాభిషేకం



నరసాపురం, ఫిబ్రవరి 25 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురంలో జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో గత 25 రోజులుగా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలకు మద్దతుగా వనితా క్లబ్ ఆధ్వర్యంలో మహిళలు గత కొద్ది రోజులుగా వినూత్నంగా తమ నిరసనను తెలియజేస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిర్వహిస్తున్న దీక్షా శిబిరం వద్ద వనితా క్లబ్ జోనల్ ఛైర్మన్, రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో వనితా క్లబ్ మహిళలు గోదావరి మాతకు పాలాభిషేకం చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా సబ్ డివిజన్ కేంద్రంగా కొనసాగుతూ అన్ని విధాలుగా వెనుకబడిన ప్రాంతమైన నరసాపురంను తక్షణమే జిల్లా కేంద్రంగా ప్రకటించాలని దీనికి గోదావరి మాత ఆశీస్సులు ఉండాలని ఈ పాలాభిషేక కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. గత కొద్ది రోజులుగా ఈ ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలు, ప్రజా సంఘాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జిల్లా కేంద్రంపై తమ నిరసనను తెలుపుతున్నారని ప్రభుత్వ పెద్దలు ఇప్పటికైనా కళ్లు తెరిచి జిల్లా కేంద్రంపై పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వనితా క్లబ్ సభ్యులు చెన్నా లక్ష్మి, రంగినీడి భరణి, బండి స్వర్ణలత, పోలిశెట్టి నళిని, సుంకర రాజకుమారి, కంబాల వెంకటలక్ష్మి, మోచర్ల శిరీష తదితరులు పాల్గొనగా పలువురు జేఏసీ నేతలు సంఘీభావం తెలిపారు.

## ప్రజా సమస్యలపై గ్రామాల్లోకి మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ జగ్గయ్యపేట



ఫిబ్రవరి ఫిబ్రవరి25 ప్రజా పాలన ప్రతినిధి:జగ్గయ్య పేట మండలం గుండబోయినపాలెం, బండిపాలెం గ్రామాలలో ప్రజల సమస్యలు తెలుసుకొనేందుకు టిడిపి జాతీయ కోశాధికారి %ు% మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)పర్యటించారు. ఈ సందర్భం గా తాతయ్య మాట్లాడుతూవైసిపి ప్రభుత్వం తీరుతో మద్యం వల్ల పచ్చని కాపురాల్లో చిచ్చు ఏర్పడి మా నవ సంబందాలు ధ్వంసమై పోతున్నాయన్నారు రూ 60 ఉన్న క్వార్టర్ మద్యం రేట్లను జగన్ రెడ్డి ప్రభుత్వం రూ. 180 కి పెంచింది. దీని వల్ల రోజుకు రూ. 120 భారం పెరిగింది. రోజుకు రూ. 120 చొప్పున నెలకు రూ. 3,600 చొప్పున సంవత్సరానికి 43,200 మం దుబాబుల కుటుంబాలపై అదనపు భారం వేశారు.మ ద్యపాన నిషేధం అని చెప్పి మద్యం షాపులు, మద్యం అమ్మకాలను ప్రభుత్వం పెంచుతుంది. ఉన్న మద్యం షాపులు చాలవన్నట్లుగా మరో 300 మద్యం షాపు లు తెరిచేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొం దిం చిందన్నారుజగన్మోహన్ రెడ్డి వారి సొంత బ్రాండ్లతో నాసిరకం మద్య నమ్మి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీ స్తున్నాయన్నారు. పేదలకు అందించే సంక్షేమాన్ని కూడా కాగితాలకు పరిమితం చేసి ఓటు బ్యాంకు రా జకీయం చేస్తున్నారన్నారు.తెలుగుదేశం మండల పా ర్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు మాట్లా డుతూ జగ్గయ్యపేట నియోజకవర్గంలోనే మెజారిటీ ఇచ్చిన బండిపాలెం గ్రామ ప్రజల అందరికీ ధన్యవా దాలు రానున్న 2024 ఎలక్షన్స్ లో కూడా ఈ విధం గానే మెజారిటీని కొనసాగించాలనీ ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో మండలపార్టి అద్యక్షులు కట్టా వెం కట నరసింహారావు గారు, గ్రామ సర్పంచ్ నెమలి ఏలి శమ్మ మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## పాఠశాల అదనపు తరగతులు నిర్మించుటకు 2.కోట్ల 23 లక్షలు నిధులు మంజూరు



చిలకలూరిపేట:(ప్రజా పాలన)పట్టణంలోని భారతరత్న ఇందిరా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల నందు మనబడి నాడు నేడు ఫేజ్-2 కింద అదనపు తరగతులు నిర్మించడం కొరకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిధులు మంజూరు చేశారు. పాఠశాల నందు 19 అదనపు తరగతి గదులు నిర్మించుట కొరకు రూ. 2 కోట్ల 23 లక్షలు మంజూరు చేశారు. ఈ తరగతి గదులను నిర్మించడం కొరకు కావలసినటువంటి స్థలము కృష్ణానగర్ లోని మున్సిపల్ పార్కు నందు తరగతి గదులను మరియు మిగిలిన మూడు తరగతి గదులను బి.ఆర్.ఐ.జి పాఠశాల యందు నిర్మించుటకు తల్లిదండ్రుల కమిటీ తీర్మానం చేయడం జరిగింది.

నాడు- నేడు

ఫేజ్-2 కింద అదనపు తరగతి గదులను నిర్మించుటకు సహకరించిన ఎమ్మెల్యే స్థానిక శాసన సభ్యురాలు విడదల రజినికి పాఠశాల తల్లిదండ్రుల కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవి.రమణారావు, విద్యా కమిటీ చైర్మన్ యాదాల వెంకట సుజాత, వైస్ చైర్మన్ రమావత్ రాము నాయక్ ,ఎక్స్ అఫీషియో సభ్యులు తాళ్ల అంజి రెడ్డి , ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వం లో ప్రజలపై పన్నుల దాడి, ధరల తాకిడి



వైసీపీ పాలకులు అసమర్థత తో రాష్ట్రానికి ఆదాయ మార్గాలు అన్వేషించకుండా, ఆదాయం సృష్టించే మార్గాలు తెలియక ప్రజలపై పన్నుల భారాలు మోపడం దారుణమని, తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం నగరం అధ్యక్షుడు, ఎండి ఇలియాస్ పాష , టీడీపి మచిలీపట్నం పార్లమెంట్ ప్రచార కార్యదర్శి, పి.వి. ఫణి కుమార్, టీడీపి మచిలీపట్నం నగరం ప్రధాన కార్యదర్శి, పిప్పళ్ల వెంకట కాంతారావు లు పేర్కొన్నారు...శుక్రవారం మచిలీపట్నంలో నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల లిసమావేశంలో వారు మాట్లాడుతూ... ఏ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నిత్యావసర సరుకుల ధరలు మన రాష్ట్రంలో మాత్రమే పెరిగాయిఅన్నారు. దానికి కారణం వైసీపీ ప్రభుత్వం అసమర్థత, అక్రమ విధానాలే కారణమన్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో ప్రతిపక్షాల వారందరూ కార్పొరేషన్లో వైసీపీ గెలిస్తే ఆస్తిపన్ను, చెత్త పన్నులతోపాటుగా పలురకాల పన్నులు వైసీపీ పాలకులు వేస్తారు అని చెప్పడం జరిగింది అన్నారు. దానిపై లివైసీపీ కార్పొరేటర్ అభ్యర్థులు, ఆ పార్టీ నాయకులు ప్రతిపక్షాలు చెప్పేవన్నీ అసత్యాలని, పన్నులు పెంచమని, ఎటువంటి కొత్త పన్నులు వేయము అంటూ ప్రజలను నమ్మించి వైసీపీ పాలకులు కార్పొరేషన్ ఎన్నికల్లో ఓట్లు వేయించుకొని గెలిచిన తర్వాత ప్రజలను మోసం చేయడం చూస్తున్నామన్నారు.వైసీపీ కార్పొరేషన్ లో అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు అడిగేవారే లేరు అన్న ధోరణితో పన్నులు విపరీతంగా పెంచుతున్నారు అన్నారు. దీనిపై ప్రజలు ప్రశ్నిస్తుంటే వైసీపీ నాయకులు మాత్రం ఎరు దాటాక తెప్ప తగలేసినట్లు అంటీ ముట్టనట్టు వ్యవహరిస్తున్నారు అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను నిలిపివేశారని, ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వ పరిపాలనలో ప్రజలపై పన్నుల దాడి, ధరల తాకిడి అనే పథకాలను మాత్రమే అమలు చేస్తున్నారు అని టీడిపి నాయకులు విమర్శించారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**మాదక ద్రవ్యాల నిరోధంపై అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు**



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : మాదకద్రవ్యాల వాడకంతో యువత భవిష్యత్ అంధకారం అవుతుందని సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు అన్నారు. ఎల్బీఎస్ నగర్లోని పుచ్చలపల్లి సుందరయ్య హై స్కూల్ నందు మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మత్తు పదార్థాలు మానవుని మెదడుపై నేరుగా ప్రభావం చూపుతాయని ఈ సందర్భంగా మల్లాది విష్ణు పేర్కొన్నారు. ఫలితంగా ఆలోచనా శక్తి నశించి యువత నేరాలు బాట పడుతున్నారన్నారు. కావున యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా అరికట్టేందుకు ఈ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పాఠశాలలు, కాలేజీలు ఉన్న ప్రాంతాలలో ఎవరైనా మాదక ద్రవ్యాలు అమ్ముతున్నా లేదా సేవిస్తున్నా వెంటనే పోలీసువారికి తెలియజేయాలన్నారు. మరోవైపు నాడు-నేడు కార్యక్రమం ద్వారా కార్పొరేట్ స్కూల్స్ ను తలదన్నేలా అన్నీ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు సమకూరుతున్నాయని మల్లాది విష్ణు అన్నారు. పేరెంట్స్ కమిటీ సభ్యులు ఈ ప్రగతి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మాదకద్రవ్య వినియోగ వ్యతిరేక ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి, నాయకులు అలంపూర్ విజయ్ కుమార్, డి.వై.ఈ.వో.రాజు, సీఐ హనీష్, ఎస్సై గోవింద్, జిల్లా సైన్స్ అధికారి మైనం హుస్సేన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పక్కా గృహాలు నిర్మించేలా చర్యలు



బాపట్ల ప్రజాపాలన ప్రతినిధి :గత రెండు రోజుల క్రితం పేరలి గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో దగ్ధమైన గృహాలను పరిశీలించి వారికి ఆర్థిక సహాయం చేసిన డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి. అనంతరం వారికి పక్కా గృహాలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ మల్లెల ఆదాము, జడ్పిటిసి వేణుగోపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సీతారాంరెడ్డి, ఉపాధ్యక్షుడు కాగిత బుల్లయ్య, మేకల సుబ్బారావు, శివరావు ఇబ్రహీం,బెనర్జీ తదితరులు పాల్గొన్నారు

## నేతల అసమర్థతతోనే జిల్లా కేంద్రం తరలింపు: మాజీ మంత్రి కొత్తపల్లి





నరసాపురం, ఫిబ్రవరి 25 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షా శిబిరంలో 25వ రోజు శుక్రవారం నరసాపురం నియోజకవర్గ కాపు సంక్షేమ సంఘం సభ్యులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. కాపు సంక్షేమ సంఘం సభ్యులు కోటిపల్లి సురేష్, తమ్మిశెట్టి బాబ్జి, కొప్పినీడి చిన్న గంగయ్య, పాలూరి బాబ్జి, మేడిది రాము, అడ్డాల శ్రీనివాసు, పులపర్తి సత్యనారాయణ, కొట్టు పండు, తోట శ్రీధర్, అందే రామకృష్ణ, చల్లా పద్మావతి, యర్రంశెట్టి నాగేశ్వరరావు, మంచాల శ్రీనివాస్, కోటిపల్లి గోపాలం, సూరవరపు సురేష్, కంచర్ల నాగేశ్వరరావు, కోటిపల్లి బ్రహ్మానందం తదితరులు రిలే దీక్షలు పాల్గొనగా వీరికి సంఘీభావంగా మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, అఖిలపక్ష జేఏసీ నేతలు నెక్కంటి సుబ్బారావు, పొత్తూరి రామరాజు, ఆరేటి మృత్యుంజయ రావు, జక్కం శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొని తమ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు మాట్లాడుతూ వంద సంవత్సరాలకు పైగా డచ్ వారి కాలం నుండి నరసాపురం సబ్ డివిజన్ కేంద్రంగా కొనసాగుతుందని జిల్లాలోనే ఐఏఎస్ క్యాడర్ కలిగిన సబ్ కలెక్టర్ కొనసాగుతున్న ఏకైక సబ్ డివిజన్ నర్సాపురం మాత్రమేనని తెలిపారు. బ్రిటిష్ వారు స్థానిక కలెక్టర్ బంగ్లా, డీఎస్పీ బంగ్లా, వై ఎన్ కళాశాల బంగ్లా తదితర భవనాలను కేంద్రంగా చేసుకుని పాలన సాగించారని ఇదే ప్రాంతంలో వారు షిప్పులను కూడా నిర్మాణం చేసేవారని నరసాపురం కేంద్రంగా జల రవాణా సాగించేవారని అంతటి ప్రాముఖ్యం కలిగి ఉన్న నరసాపురంను ప్రస్తుత ప్రభుత్వ నేతలు మారుమూల ప్రాంతంగా పేర్కొనడం దుర్మార్గమని ఆయన విమర్శించారు. జిల్లాల పునర్విభజనలో భాగంగా అన్ని సబ్ డివిజన్ కేంద్రాలను జిల్లా కేంద్రాలుగా మారుస్తామని గతంలోనే ముఖ్యమంత్రి జగన్ స్పష్టం చేశారని కానీ ఇక్కడి అధికార పక్ష నేతల అసమర్థత వల్లనే జిల్లాకేంద్రం తరలి పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారని తాను కూడా ఈ ఉద్యమానికి తన వంతు సహకారం అందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## విజ్ఞాన్స్ ఫార్మసీ కళాశాలకు రూ.13 లక్షల ప్రాజెక్ట్ మంజూరు



పొన్నూరు ఫిబ్రవరి25( ప్రజా పాలన ప్రతినిధి) :చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ ఫార్మసీ కళాశాలకు న్యూఢిల్లీలోని ఏఐసీటీఈ నుంచి రూ. 13,39,500 లక్షల విలువైన ప్రాజెక్ట్ మంజూరు అయ్యిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాసబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఏఐసీటీఈ మోడరోబ్స్ఏఎస్‌సీ, "మోడరైజేషన్ ఆఫ్ ఫార్మాస్యూటిక్స్ ల్యాబొరేటరీ" పేరుతో ప్రాజెక్ట్ మంజూరు అయ్యిందన్నారు. ఈ ప్రాజెక్ట్‌కు కో ఆర్డినేటర్‌గా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాసబాబు, కోకోఆర్డినేటర్‌గా అసిస్టెంట్ ప్రొఫెసర్ నాగం శాంతిప్రియ వ్యవహరించనున్నారని పేర్కొన్నారు. ఏఐసీటీఈ విడుదలైన ఈ ప్రాజెక్ట్ నిధులతో వచ్చే రెండేళ్లలో కళాశాలలో రీసెర్చ్, మౌళిక సదుపాయాల కల్పన, విద్యార్థులకు ఇంటర్న్‌షిప్స్, ల్యాబ్స్ ఆధునికీకరణ చేయనున్నామని వెల్లడించారు.

అధ్యాపకురాలికి బెస్ట్ యంగ్ రీసెర్చర్ అవార్డు

యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా వాషింగ్టన్ డీసీలోని ప్రముఖ రీసెర్చ్ పబ్లిషింగ్ సంస్థైన రీసెర్చ్ నావెల్ అకాడమీ, గ్లోబల్ అక్రిడిటేషన్ అసెసెమెంట్ ఫోరమ్ సిరీస్ సంస్థ వారు తమ కళాశాల అధ్యాపకురాలు నాగం శాంతిప్రియకు బెస్ట్ యంగ్ రీసెర్చర్ అవార్డు అందించారని వెల్లడించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాసబాబుని, నాగం శాంతిప్రియను ప్రత్యేకంగా అభినందించారు.

## విద్యార్థులు చక్కగా చదువుకోవాలి: రోటరీ సభ్యులు

నరసరావుపేట.ప్రజాపాలన :నరసరావుపేట మండలంలోని యలమంద



గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నరసరావుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల బాలికలకు మెనుస్ట్రువల్ పై అవగాహన సదస్సు నిర్వహించారు అనంతరం విద్యార్థినిలకు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డాక్టర్ రామిరెడ్డి సునీత కుమారి గైనకాలజీ లిఖిత సూపర్ స్పెషలిటీ హాస్పిటల్,రోటరీ క్లబ్ అధ్యక్షులు మెళ్లచేరువు సుమిత్ర కుమార్, పబ్లిక్ ఇమేజ్ డైరెక్టర్ ఎస్.కె. జిలానిమాలిక్,హెడ్ మాస్టర్ హనుమంతరావు, హనుమయ్య మాస్టర్ తదితరులు విచ్చేశారు ఈ సందర్భంగా పాఠశాలలో గోప్యంగా ఏర్పాటు చేసినా హాల్లో విద్యార్దినిలతో డాక్టర్ సునీత మాట్లాడుతూ బాలికలు పౌష్టిక మైన ఆహారం తీసుకోవాలని,ఐరన్,క్యాల్షియంలో బలం ఉంటుందని తెలియజేస్తూ ఆరోగ్యానికి సంబంధించిన విషయాలు ఎప్పటికప్పుడు తల్లిదండ్రులకు తెలియజేయాలని,యూక్త వయస్సు లో వచ్చే సమస్యలను క్లుప్తంగా బాలికలకు వివరించారు అలాగే వక్తలు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గైడెలెన్స్ ప్రకారం కోవిడ్ నిబంధనలు అనుగుణంగా విద్యార్థులు చక్కగా చదువు కుంటు పాఠశాలకు,గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని, తెలిపారు

## పార్స్ తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్‌గా రామగిరి ప్రకాష్ నియామకం



ఫిబ్రవరి25 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికారం సమితి(పార్స్) రామగిరి ప్రకాష్ తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివభాగ్యరావు బహుజన రామగిరి ప్రకాష్ తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్‌గా రామగిరి ప్రకాష్ రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా, మండలాల్లో నాయకత్వాన్ని తయారు చేయాలని తద్వారా బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్స్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ కోలా జనార్ధన్ రామగిరి ప్రకాష్ కు అభినందనలు తెలిపారు. రామగిరి ప్రకాష్ నియామకం పట్ల పలువురు బహుజనులు హర్షం వ్యక్తం చేశారు.

## సినిమా హాల్ ను తనిఖీ చేసిన రెవెన్యూ అధికారులు




పొన్నూరు ఫిబ్రవరి25( ప్రజా పాలన ప్రతినిధి) :ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు శుక్రవారం విడుదలైన భీమ్లా నాయక్ సినిమా సందర్భంగా రెవెన్యూ అధికారి మహేష్ ,విఆర్వో క్రాంతి , రెవెన్యూ సిబ్బంది తో వెళ్లి స్థానిక లక్ష్మీ థియేటర్ ను తనిఖీ చేశారు. టికెట్ ధరలు అధికంగా అమ్ముతున్నారా.. సిట్టింగ్ సామర్థ్యం ఎంత, కరోన నిబంధనలు పాటిస్తున్నారా తదితర అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. టిక్కెట్లు ధరలు అధికంగా అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహేష్ థియేటర్ యాజమాన్యాన్ని హెచ్చరించారు

## సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి



పొన్నూరు ఫిబ్రవరి25( ప్రజా పాలన ప్రతినిధి) : గ్రామ ,వార్డు సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని మండల తాసిల్దార్ రత్నం అన్నారు. శుక్రవారం మునిపల్లె, దండమూడి, ఆరెమండ గ్రామాలలోని సచివాలయంలో ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. సచివాలయంలోని దరఖాస్తులు పెండింగ్ సమస్యల పరిష్కారం తదితర అంశాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు అందించారు. సచివాలయానికి వచ్చే దరఖాస్తుదారుని పట్ల మర్యాదగా వ్యవహరించి సమస్యలు పరిష్కరించేందుకు సిబ్బంది కృషి చేయాలని ఆయన సూచించారు .ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్య ఆరంభ విద్య పై శిక్షణా కార్యక్రమం



పొన్నూరు ఫిబ్రవరి25( ప్రజా పలన ప్రతినిధి) : పొన్నూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో శుక్రవారం మండలంలో అంబేద్కర్ కాలనీ,ఐసిడిఎస్ కార్యాలయంలో బాల్య ఆరంభం విద్య పై శిక్షణా కార్యక్రమం జరిగింది. సీడీపీఓ వెంకటరమణ సూపర్ వైజర్ లు జి. శేషమ్మ, ఎం.నాగ మల్లేశ్వరి,జి.పద్మావతి శిక్షణ అందించారు.చిన్నారుల సర్వతో ముఖాభివృద్ధికి ఆగన్వాడీ కేంద్రంలో అందించే విద్య ద్వారా పిల్లలు శారీరక, మానసిక అభివృద్ధికి దోహదపడుతుంది.అంగన్వాడీ ప్రి స్కూల్లో పిల్లలకు వర్క్ బుక్స్ ఎలా ఉపయోగించాలో తెలిపారు.ఈ శిక్షణలో మండలం లోని ఆగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూరు శాతం పల్స్ పోలియోను విజయవంతం చేయాలి: కమిషనర్ రాధ



పొన్నూరు ఫిబ్రవరి25( ప్రజా పాలన ప్రతినిధి) :ఈ నెల ఆదివారం జరుగు పల్స్ పోలియో కార్యక్రమాన్ని నూరు శాతం విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎన్. రాధ అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పట్టణంలోని ఆయా సచివాలయాల వైద్య సిబ్బంది తో పాటు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలియో మహమ్మారిని తరిమేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి సిబ్బంది సహకరించాలని ఆమె సూచించారు. ఆయా వార్డుల్లో చిన్నారులను గుర్తించి నూరు శాతం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ రత్న రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్పు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చెయ్యాలి: ఏ.బి.వి.పి



రాజమండ్రి (సిటీ) ప్రజాపాలన ప్రతినిధి ,ఫిబ్రవరి 26: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనితని మరియు రాజమండ్రి ఎం.పీ మార్గాని భరత్ ని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యులు సాయి సత్యనారాయణ మాట్లాడుతూ పేద మధ్య బడుగువర్గాల విద్యార్థుల కోసం వారి పైస్థాయి చదువుల కోసం వారి ఆర్థిక పరిస్థితి అడ్డు కాకూడదనే ఉద్దేశంతో ఆనాడు వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి స్కాలర్ షిప్ మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టిన విషయము మనందరికీ తెలిసినదే అయితే వారిని మరింత ప్రోత్సహించడం కోసం మన మన ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి పేరు మార్చి విద్యా దీవెన వసతి దీవెన పథకాలుగా ప్రవేశపెట్టి అవి విద్యార్థులకు ఆశాకిరణంగా ఉంటాయని చెప్పారు కానీ నేడు రాష్ట్ర వ్యాప్తంగా స్కాలర్ షిప్ లు మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాకపోవడం వలన విద్యార్థులు పై చదువుల కోసం వెళ్ళడానికి వీలులేకుండా ఉంది. పై చదువుల కోసం వారు చదివిన సంబంధిత కళాశాలలో సర్టిఫికెట్లు అడిగితే ఫీజు బకాయిలు ఉన్నాయని అవి కడితే సర్టిఫికెట్లు ఇస్తామని లేదంటే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల అయ్యే వరకు వేచి చూడాలని అంటున్నారు అంతేకాకుండా ఫీజుల కోసం సంబంధిత కళాశాలలో పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్స్ కూడా ఇవ్వని పరిస్థితి ఈరోజు మనకు కనబడుతుంది. కావున స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని.దీనితో పాటుగా పీజీ విద్యార్థులకు శాపంగా మారుతున్న జీవో నెంబర్ 77 ను రద్దు చేయాలని మీ ద్వారా సవినయంగా రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వెంకట సత్య,సాయి, నగర కార్యదర్శి సాయికుమార్, నాయకులు గోపి అజయ్ రవి హరి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి ముఠాని నిరోధించడంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం



రాజమండ్రి రూరల్ : ప్రజాపాలన ప్రతినిధి : ఫిబ్రవరి 26: రాజమండ్రిలో బ్లేడ్ బ్యాచ్ చేతిలో హత్యకు గురైన వేముల ఆంజనేయులు కుటుంబాన్ని ధవళేశ్వరం వడ్డెర కోలనిలో వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆంజనేయులు కుటుంబం తమకు జరిగిన అన్యాయం చెప్పి బోరున విలపించారు. వీరిని చూసి బిజెపి నాయకులు కన్నీటి పరవంతమయ్యారు.మండల అధ్యక్షులు యానాపు ఏసు మాట్లాడుతూ గంజాయి ముఠాని నిరోధించడంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం అధికారుల వైఫల్యం మూలంగా ఈ హత్య జరిగిందని కావున ప్రభుత్వం స్పందించి ఆంజనేయులు కుటుంబానికి ఇరవై లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు.ఒబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొంగల గోపి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ రెండు యేండ్లు నుండి గంజాయి విచ్చలవిడిగా యువకులు వాడుతున్నారని. రాజమండ్రి మరియు రాజమండ్రి పరిసర గ్రామాల్లో రాత్రి వేళల్లో దోపిడీలు బెదిరింపులు హత్యలు పెరిగాయని పోలీస్ ల నిర్లప్తత వైఖరి ఉదాసీన విధానం వలన ఈ సంఘటనలు జరుగుతున్నాయని బ్లేడు బ్యాచ్ లను పోలీసులు విచారిస్తున్నపుడు అధికార పార్టీ నాయకుల సిఫార్సులతో అండతో దుండగులు యధేచ్ఛగా తిరుగుతున్నారని మూడు రూపాయల బ్లేడు ముప్పై వేల బెయిల్ మా వెనక నాయకుడి అండ అనే విధానంతో ఈ హత్యలు జరుగుతున్నాయని విమర్శించారు. ఆంజనేయులు హత్య ద్వారా ఈ రోజు వారి కుటుంబం రోడ్డున పడిందని ముగ్గురు పిల్లలు భార్య వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను చూస్తుంటే హృదయం చలిస్తుందని ఇపుడు వారికి ఎవరు దిక్కని ప్రశ్నించారు. తక్షణమే ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆర్థిక సాయం చేసి ధవళేశ్వరం వడ్డెర కోలనిలోనే స్థలము ఇచ్చి ఇల్లు కట్టించాలని డిమాండ్ చేశారు. పోలీస్ లు సరైన విచారణ చేసి కఠినమైన శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలని రాత్రి సమయాల్లో గస్తీ పెంచాలని కోరారు. ఇటువంటి నేరస్థుల పక్షాన వాదించటానికి వకీళ్లు దూరంగా ఉండాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల వెంకటరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఒంటెద్దు స్వామి,జిల్లా కార్యదర్శి తనుబుద్ధి సూర్యభాస్కర్ , కోన సతీష్ , ఐఎల్టీడి మండల అధ్యక్షులు పీవీ సుబ్రహ్మణ్యం,గుంజే నాగరాజు, ఒబిసి మోర్చా సూరిబాబు , గుజ్జల పట్నాల నాగార్జున తడితరులు పాల్గొన్నారు.

## గోల్స్ వేసి.. క్రీడాకారుల్లో జోష్ నింపిన శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట.ప్రజాపాలన :అండర్ 16 బాయ్స్ అండ్ గర్ల్స్ బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ ను ప్రారంభించిన శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , టీజేఆర్ సుధాకర్ బాబు .స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నరసరవుపేట పట్టణంలోని మున్సిపల్ గర్ల్స్ హై స్కూల్ లో అండర్ 16 బాయ్స్ అండ్ గర్ల్స్ బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , సంతనూతలపాడు ఎమ్మెల్యే శ్రీ సుధాకర్ బాబు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. జెండా వందనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు.అనంతరం బాస్కెట్ బాల్ ఆడి క్రీడాకారులను ఉత్తేజ పరిచారు. గోల్స్ మీద గోల్స్ వేస్తూ.. జోష్ నింపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధాకర్ బాబు మాట్లాడుతూ... క్రీడల్లో పాల్గొనే ప్రతి ఒక్కరూ ఆ ఆటలో తెరుగులేని వ్యక్తిగా నిలిచిన వాటిని ఆదర్శంగా తీసుకొని అవకాశం కోసం ఎదురుచూడాలి అన్నారు. క్రీడల పరంగా పిల్లలను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి కి అభినందనలు తెలిపారు. క్రీడల్లో గెలుపోటములు సహజం అని.. ఫలితం కోసం జట్టు అందరినీ ఐకమత్యంగా రాణిస్తేనే విజయం వరిస్తుంది అన్నారు. శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... హై స్కూల్ పీఈటీ గారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇప్పటికే 30 మంది బాలికలను జాతీయ స్థాయికి తీసుకెళ్లారు అన్నారు. పిల్లలు చదివితే చాలు, మార్కులు వస్తే చాలని తల్లిదండ్రులు అనుకోవదని సూచించారు. ఎంతో మంది ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. మానసిక ఒత్తిడి ఆత్మహత్యలకు దారి తీస్తుందన్నారు. మానసిక ఒత్తిడిని తగ్గించే ఒకే ఒక్క మార్గం క్రీడలు అన్నారు. మనసు పుస్తకం మీద ఉండాలి అంటే క్రీడలు చాలా ముఖ్యం అన్నారు. మంచి పౌరుడిగా ఎదగాలి అంటే.. ఎలా మెలగాలో క్రీడల వల్ల నేర్చుకోవచ్చు అని సూచించారు. ప్రస్తుతం ప్రపంచంలో అందరికంటే ఎక్కువ సంపాదిస్తున్న వారు బాస్కెట్ బాల్ ప్లేయర్స్ అని తెలిపారు. ఉద్యోగ అవకాశాల్లో కూడా క్రీడలు దోహద పడతాయి అన్నారు. నరసరవుపేట నుంచి చాలా మంది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి అన్నారు.కార్యక్రమంలో.. శాప్ సీఈఓ శ్రీనివాస రావు , పాఠశాల ప్రిన్సిపల్ సులేఖ , రాష్ట్ర షేక్ కార్పొరేషన్ ఛైర్మన్ ఖాజా వలి , ఆర్డివో శేషా రెడ్డి , డీఈవో గంగా భవాని , డిప్యూటీ డీఈవో సుధాకర రెడ్డి , ఎంఈవో జ్యోతి కిరణ్ , ఎమ్ఈ మాల్యాద్రి , మున్సిపల్ డీఈ శ్రీనివాస రావు సాప్ బాస్కెట్ బాల్ కో ఆర్డినేటర్ జగన్నాథ రెడ్డి , న్యూ బాస్కెట్ బాల్ అసోసియేషన్ గుంటూరు ప్రెసిడెంట్ రేవతి , సెక్రటరీ ఆంజనేయులు , వైసిపి రాష్ట్ర కార్యదర్శి మిట్టపల్లి రమేష్ , 6వ వార్డ్ మాజీ కౌన్సిలర్ శంకరమ్మ , ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## జాతీయ కూడో పోటీల్లో సాత్విక్ కు బంగారు పతాకం



బాపట్ల ప్రజా పాలన ప్రతినిధి:12వ జాతీయ స్థాయి కూడో పోటీల్లో బాపట్ల విద్యార్థి సాత్విక్ బంగారు పతకం సాధించాడు. హిమాచాలప్రదేశ్ లో ఈ నెల 15 నుండి 20 వరకు జరిగిన జాతీయ పోటీల్లో పాల్గొని బంగారు పతాకాన్ని సాధించిన సాత్విక్ హెలీ క్రాస్ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థి. ఈ సందర్భంగా సాత్విక్ ను శుక్రవారం పాఠాశాల యాజమాన్యం అభినందిచింది.

## "వినుకొండ నుండి విశ్వనరుడు" గ్రంథావిష్కరణ



వినుకొండ ప్రజాపాలన ప్రతినిధి : గ్రంథావిష్కరణ "వినుకొండ నుండి విశ్వనరుడు" నేటి విద్యార్థి లోకానికి జాషువా సాహిత్యం ఎంతో అవసరం అని ఎంతో ఉపయోగపడుతుందని నిర్మల ఇంగ్లీష్ మీడియం పాఠశాల సుపీరియర్ రెవ.రెండ్. సిస్టర్. కాస్పర్, తెలిపారు. ప్రముఖ కవి కె. జె. రమేష్, జాషువా రచనలలోని అమూల్యమైన పద్యాలను వ్యాఖ్యానించి రచించిన వినుకొండ నుండి విశ్వనరుడు గ్రంథ ఆవిష్కరణ సందర్భంగా జాషువా సాహిత్యం గురించి తెలిపారు. ప్రధానోపాధ్యాయుని రెవ సిస్టర్. గోవిందా రాణి, మాట్లాడుతూ ప్రసిద్ధ కవి జాషువా అప్పటి రచనల నుండి అమూల్యమైన పద్యాలను ఇప్పటి విద్యార్థి లోకానికి అందిస్తున్న కేజే రమేష్ ను కొనియాడారు. బెజవాడ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బి. వి. నాగేశ్వరరావు, విద్యార్థులకు ఆంగ్ల భాష గొప్పతనం ఉపాధ్యాయుని గొప్పతనం జాషువా ఏ విధంగా సమాజం కోసం కవిత్వం ద్వారా పాటుబడిన విషయం ఆయన తెలియజేశారు. గ్రంథ సమీక్షను ప్రముఖ కవి తెలుగు పండితులు %ఎజ% కృష్ణయ్య గావించారు.కౌన్సిలర్ యమ్ యస్ కె భాష మాట్లాడుతూ వినుకొండలో మహాకవి జాషువా జన్మించడం వినుకొండ వాసుల అదృష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ సిద్ధార్థి లెక్కల టీచర్ ఝాన్సీ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సిబ్బంది కృషి చేయాలి: తాసిల్దార్ రత్నం



పొన్నూరు ఫిబ్రవరి25( ప్రజా పాలన ప్రతినిధి) :పట్టణంలోని జగనన్న కాలనీలో లబ్ధిదారులు ఇల్లు నిర్మాణం చేపట్టేందుకు సిబ్బంది పారదర్శకంగా కృషిచేయాలని మండల తాసిల్దార్ రత్నం అన్నారు. శుక్రవారం జగనన్న కాలనీ లో ఆయన పర్యటించి ఇళ్ల నిర్మాణం, లేఅవుట్లను పరిశీలించారు. లబ్ధిదారులకు సచివాలయ సిబ్బంది ఎప్పటికప్పుడు అవగాహన కల్పించి ఇల్లు నిర్మాణం చేపట్టేందుకు కృషి చేయాలని ఆయన అన్నారు. కాలనీలోని లబ్ధిదారులతో మాట్లాడారు ఆయన వెంట హౌసింగ్ డి ఈ. శ్రీనివాస్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తైక్వాండో ద్వారా మానసిక ధైర్యంతో పాటు, శారీరక దృఢత్వం

**శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, చీరాల జిల్లా కేంద్ర సాధన సమితి జెఎసి కన్వీనర్ డాక్టర్ తాడివలస దేవరాజు**



చీరాల : తైక్వాండో ద్వారా మానసిక ధైర్యంతో పాటు, శారీరక దృఢత్వం విద్యార్థులకి కలుగుతుందని శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, చీరాల జిల్లా కేంద్ర సాధన సమితి జెఎసి కన్వీనర్ డాక్టర్ తాడివలస దేవరాజు అన్నారు.ప్రకాశం జిల్లా స్థాయిలో మెడల్ సాధించి, రాష్ట్ర స్థాయిలో తై క్వాండో పోటీలలో పాల్గొన నున్న చీరాల తై క్వాండో విద్యార్థులకు శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఆవరణలో జరిగిన అభినందనసభలో డాక్టర్ తాడివలస దేవరాజు ప్రత్యేకశుభాకాంక్షలు తెలిపారు.ఈ సందరరేగా డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ, తైక్వాండో లో, విద్యార్థులను చక్కగా తీర్చిదిద్దినటువంటి,చీరాల తైక్వాండో మాస్టర్ సలావుద్దిన్, వేంకట ప్రసాద్, ప్రశాంత్ మరియు టీమ్‌ను అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు, క్రీడలపై ఆసక్తి కనబరచాలని పిలుపునిచ్చారు. క్రీడాకారులకు శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ తరఫున, ఎల్లవేళలా సహాయసహకారాలు ఉంటాయని, హాస్పిటల్ ఎండి డాక్టర్ తాడివలస దేవరాజు హామీ ఇచ్చారు. తైక్వాండో మాస్టర్ సలావుద్దీన్ మాట్లాడుతూ,ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికారసంస్థ వారి ఆధ్వర్యంలో, కందుకూరు లో నిర్వహించిన,14,17 సంవత్సరాలలోపు,బాల బాలికల జిల్లా స్థాయి శాప్ లీగ్ తైక్వాండో పోటీలలో,చీరాల విద్యార్థులు 16 స్వరపథకాలు, 12 రజతపతకాలు ,8 కాంస్య పథకాలు గెలుపొందారని, మార్చినెలలో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారని హర్షం వ్యక్తం చేశారు.సహకరించిన తైక్వాండో టీమ్ ను ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో తైక్వాండో విద్యార్థుల తల్లిదండ్రులు, క్రీడాకారులు, తైక్వాండో మాస్టర్స్ వేంకట ప్రసాద్,ప్రశాంత్ పాల్గొన్నారు.

## నానితో అంతా 'ఓకే' అనుకునేలా థమన్ ట్వీట్..!



నాని నటించిన 'టక్ జగదీష్' సినిమాకు ఎస్ ఎస్ థమన్ సంగీతం సమకూర్చారనే సంగతి తెలిసిందే. అయితే బ్యాగ్రౌండ్ స్కోర్ మాత్రం మరో సంగీత దర్శకుడు గోపీ సుందర్ తో చేయించడం అప్పట్లో చర్చనీయాంశం అయింది. ఈ సినిమా విషయంలోనే నాని – తమన్ మధ్య క్రియేటివ్ డిఫరెన్సెస్ వచ్చాయని ప్రచారం జరిగింది. థమన్ సైతం ఓ ఇంటర్వ్యూలో తన బ్యాగ్రౌండ్ స్కోర్ నాని కి నచ్చకోలేదని వెల్లడించారు. అయితే థమన్ చేసిన ట్వీట్ ఇప్పుడు వారి మధ్య అంతా బాగానే ఉందనే విషయాన్ని సూచిస్తుంది.ప్రాజెక్ట్ ఒప్పుకున్న తర్వాత తన చేతి నుంచి వెళ్లిపోయిన సినిమా తన కెరీర్ లో 'టక్ జగదీష్' ఒకటేనని ఆ మధ్య చెప్పిన థమన్.. ఆ సినిమాకి తాను చేసిన బ్యాగ్రౌండ్ స్కోర్ హీరో నాని నచ్చలేదని తెలిపారు. అందుకే మళ్ళీ వేరే మ్యూజిక్ డైరెక్టర్ తో చేయించుకున్నారని అన్నారు. ఆ విషయంలో కొంచం బాధ పడ్డానని.. ఆలా తన లైఫ్ లో ఫస్ట్ టైం జరిగిందన్నారు. తాను హార్ట్ ఫుల్ గానే వర్క్ చేసానని.. కానీ ఎక్కడ తప్పు జరిగిందో తెలియలేదని థమన్ చెప్పారు.అయితే నాని పెర్ఫార్మన్స్ తనకు బాగా ఇష్టమని.. ఈగ – గ్యాంగ్ లీడర్ తో సహా చాలా సినిమాలు ఇష్టమని థమన్ అన్నారు. నాని సినిమాకు మ్యూజిక్ అందించే అవకాశం వస్తే తప్పకుండా చేస్తానని.. తనకు ఈగోలు ఏమీ లేవని.. అలాంటివి బుర్రలో ఉంచుకోనని.. మూవ్ ఆన్ అయిపోతానని థమన్ చెప్పుకొచ్చారు. చెప్పినట్టుగానే ఏదీ మనసులో పెట్టుకోకుండా నాని పుట్టినరోజు సందర్భంగా థమన్ శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేసారు."నేను ఎప్పుడూ ప్రేమించే.. కలిసి పనిచేయడానికి ఇష్టపడే వ్యక్తికి మెనీ మోర్ హ్యాపీ రిటర్న్స్. కష్టపడి పని చేయడం.. సినిమాల పట్ల అతని అభిరుచి మరియు అతని ఉత్పాదకత సాటిలేనివి. నా ప్రియమైన సోదరుడు నాని గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు" అని థమన్ ట్వీట్ లో పేర్కొన్నారు. దీనిని బట్టి 'టక్ జగదీష్' సినిమా దూరమైనా థమన్.. మళ్ళీ నాని చిత్రానికి వర్క్ చేయడానికి రెడీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇకపోతే నాని ప్రస్తుతం 'అంటే సుందరానికి' సినిమాతో పాటుగా 'దసరా' చిత్రంలో నటిస్తున్నారు. మరోవైపు థమన్ వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. థమన్ మ్యూజిక్ అందించిన 'భీమ్లా నాయక్' సినిమా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. త్వరలో 'గని' చిత్రంతో పాటుగా బ్యాగ్రౌండ్ స్కోర్ కంపోజ్ చేసిన 'రాధే శ్యామ్' మూవీ రిలీజ్ కానున్నాయి.

## సూపర్ స్టార్ రిలీజ్ చేసిన ధోనీ 'అథర్వ'

టీం ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ ప్రధాన పాత్రలో పూర్తిగా గ్రాఫిక్స్ తో రూపొందుతున్న వెబ్ సిరీస్ 'అథర్వ'. ఈ వెబ్ సిరీస్ ను ఒక నవల ఆధారంగా రూపొందించడం జరిగింది. ఆ నవల పేరు 'అథర్వ : ది ఆరిజన్'. అత్యంత విభిన్నమైన కథగా చెబుతున్నారు. అథర్వ నవలకు సంబంధించిన ట్రైలర్ ను మరియు బుక్ యొక్క కవర్ పేజీని తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు.అథర్వ నవల ట్రైలర్ ధోనీ మాటలతో ఆరంభం అవుతుంది. ఒక అద్భుతమైన ఫీలింగ్ ను కలిగించేలా నవల కథ ఉంటుందని.. అంతే కాకుండా రియల్ క్యారెక్టర్స్ ను తలపించేలా గ్రాఫిక్స్ ఫోటోలను బుక్ లో ముద్రించడం జరిగిందని ధోనీ వీడియో లో పేర్కొన్నాడు. అంతే కాకుండా ఈ బుక్ ను అమెజాన్ లో ఆర్డర్ చేసుకోవచ్చు అంటూ కూడా ధోనీ చెప్పుకొచ్చాడు.ఇక ఈ నవల ట్రైలర్ ఆవిష్కరణ సందర్బంగా సూపర్ స్టార్ రజినీ కాంత్ మాట్లాడుతూ అథర్వ నవలకు మంచి ఆధరణ దక్కాలని కోరుకుంటున్నట్లుగా చెప్పుకొచ్చాడు. పుస్తకం అద్భుతంగా డిజైన్ చేశారని.. కథ తప్పకుండా ప్రతి ఒక్కరికి నచ్చే విధంగా ఉంటుందనే నమ్మకంను వ్యక్తం చేశాడు. కథ లో అక్కడక్కడ వచ్చే ఫోటోలు మరియు పాత్రలకు సంబంధించిన విషయాలను పుష్పకంను చాలా ప్రత్యేకంగా మల్చాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశాడు. ట్రైలర్ లో బ్యాక్ గ్రౌండ్ స్కోర్ చాలా పవర్ ఫుల్ గా ఉండటంతో కీలక పాత్ర అయిన అథర్వ ను పరిచయం చేయడం కూడా జరిగింది. ధోనీ యానిమేషన్ మోడల్ ను ట్రైలర్ చివర్లో చూపించారు. వెబ్ సిరీస్ ను కూడా ఇదే జోష్ తో పట్టాలెక్కిస్తారా అనేది చూడాలి. నవలకు వస్తున్న రెస్పాన్స్ నేపథ్యంలో వెబ్ సిరీస్ స్పీడ్ పెంచే అవకాశాలు మరింతగా ఉన్నాయి.

## ఆకతాయి పనులు మానుకోకపోతే ఇంతే ఆదా!



సాధారణంగా హీరోయిన్స్ లో అభద్రతా భావం ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే ఎన్నో సిఫారసులను దాటుకుని ఒక అవకాశం వాళ్ల వరకూ రావలసి ఉంటుంది. ఇక ఇప్పుడు ఫలానా పాత్రను ఫలానా హీరోయిన్ మాత్రమే చేస్తే బాగుంటుందనే స్థాయి పాత్రలు కూడా ఏమీ లేవు. ఏ పాత్రను ఎవరు చేసినా ఒకటే .. ఎవరికి క్రేజ్ ఎక్కువ ఉంటే వారినే అవకాశాలు వెతుక్కుంటూ వెళతాయి. ఇక ఆ తరువాత వరుసలో ఉన్న కథానాయికలకు పెద్ద సినిమాల్లో ఛాన్సులు ఉండవు .. అలా అని చెప్పేసి చిన్న సినిమాలు చేయలేరు.కానీ ఎప్పుడూ జనాలకి టచ్ లో ఉండాలి .. అందరికి కాకపోయినా అందులో కొంతమందైనా తమ గురించి మాట్లాడుకోవాలి అనుకుంటారు. అందుకు వేదికగా సోషల్ మీడియా ఉండనే ఉంది .. అంతే ఇక చెలరేగిపోతారు. తోచీతోచనమ్మ తోటికోడలి పుట్టింటికి వెళ్లినట్టు తమకి తోచింది చేసేస్తుంటారు. అలా వాళ్లు చేసే పనులు కొన్ని ఒక్కోసారి వివాదాస్పదమవుతుంటాయి .. వీలైనన్ని విమర్శలు తెచ్చిపెడుతుంటాయి. తాజాగా ఈ విషయం అందాల కథానాయిక ఆదా శర్మకి కూడా అనుభవంలోకి వచ్చింది.ఆదా శర్మ .. తెలుగు .. తమిళ .. కన్నడ .. హిందీ భాషల్లో నటించింది. కాకపోతే అంతగా విజయాలను అందుకోలేక పోయింది. సోలో హీరోయిన్ గా హిట్స్ ను తన ఖాతాలో వేసుకోలేకపోయింది. అలాంటి ఆదా శర్మ సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటుంది.ఎప్పటికప్పుడు సరదాగా కొన్ని ఫొటోలను షేర్ చేస్తూ సందడి చేస్తుంటుంది. అలా తాజాగా ఆమె తన ఫేస్ బుక్ లో బప్పీలహరి ఫొటోకి తన ఫొటో జోడించింది. బప్పీలహరి మాదిరిగా వంటినిండా బంగారు ఆభరణాలు ధరించి పోజిచ్చి 'ఎవరి ఫోటో బాగుంది?' అనే అర్థం వచ్చేలా ఒక క్యాప్షన్ వదిలింది.అంతే ఆమె చేసిన పనికి నెటిజన్లు తీవ్రమైన నహానానికి లోనయ్యారు. "నీకేమైనా బుర్ర పనిచేస్తుందా? అంత పెద్దాయనతో పోల్చుకుంటావా? అదీ ఈ లోకాన్ని వదిలిపోయిన వ్యక్తిని గురించి ఇలా అడుగుతావా? బప్పీలహరి లెజెండ్ .. ఆయనతో నీకు పోలిక ఏంటి? ఒక పని చేసే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచన చేయాలి. ఫేమస్ కావడం కోసం గొప్పవాళ్లను ఇలా లాగవద్దు. సరదా కోసం ఇలాంటి పనులు చేయడం వలన దిగజారిపోకూడదు. ఇలాంటి పనులు చేసి నీ మీదున్న గౌరవం పోగొట్టుకోవద్దు'' అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. 30 ఏళ్లకు ముందే ఈ తరం పాడుకునే పాటలను అందించిన ఆయనతో ఇలాంటి ఆకతాయి పనులు చేస్తే ఎలా ఉంటుందనేది ఆదాకి తెలిసొచ్చినట్టే!

## అందాల రాశి ఖన్నాకు అసలేమైంది?!

తెలుగు తెరకు కొంతకాలం క్రితం పరిచయమైన అందమైన కథానాయికలలో రాశి ఖన్నా ఒకరు. వెండితెరని వెన్నెల సరస్సులా మార్చిన గ్లామర్ ఆమె సొంతం. కలువ పూల రాశి పోసినట్టుగా కనిపించే ఈ సుందరిని చూసి అదుపు తప్పని మనసు లేదంటే అతిశయోక్తి కాదు.ఆమె ఊహలకు దూరం కాలేకపోయిన హృదయం లేదంటే ఆశ్చర్యం లేదు. అంతలా .. అందమైన అమృత భాండంలా ప్రేక్షకులకు కనిపించింది. తేట కళ్లతో .. ఊట చూపులతో నిద్దర్లు లేకుండా చేసింది. అలాంటి రాశి ఖన్నా ఒక రేంజ్ లో దూసుకుపోతుందని అంతా అనుకున్నారు.అయితే ఆమె ఆ స్థాయిలో స్పీడ్ చూపించలేదు. వచ్చిన అవకాశాలను ఓపికగా చేసుకుంటూ వెళుతోంది. హిట్ వచ్చినా హడావిడి చేయలేదు .. ఫ్లాప్ వస్తే కుంగిపోలేదు. అలా తడబడకుండా కెరియర్ ను నెట్టుకొస్తున్న రాశి ఖన్నా పట్ల అందరిలోను ఒక సాఫ్ట్ కార్నర్ ఉంది. అలాంటి పరిస్థితుల్లో ఆమె 'వరల్డ్ ఫేమస్ లవర్' సినిమాలో ఒక నాయికగా కనిపించింది. ఆ సినిమా చూసినవాళ్లు ఆ పాత్రను రాశి ఖన్నా ఎంచుకోవడం పట్ల అసహనాన్ని.. అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఆ సినిమా ఫ్లాప్ తో పాటు రాశీకి కాస్త చెడ్డ పేరును కూడా తెచ్చిపెట్టింది.కారణం ఏదైనా ఈ సినిమా తరువాత రాశి ఖన్నా తమిళ సినిమాలపైనే ఎక్కువగా ఫోకస్ పెట్టింది. అలాగే హిందీ వెబ్ సిరీస్ లపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. తమిళంలో ఆమె చేసిన సినిమాలు నాలుగు విడుదలకి రెడీ అవుతున్నాయి. అలాగే తెలుగులో గోపీచంద్ సరసన చేసిన 'పక్కా కమర్షియల్' మే 20వ తేదీన ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. మారుతి దర్శకత్వంలో చేయడం ఆమెకి ఇది రెండవ సారి. ఇక విక్రమ్ కుమార్ దర్శకత్వంలో చైతూ జోడీగా చేసిన 'థ్యాంక్యూ' కూడా ఈ ఏడాదిలోనే విడుదల కానుంది.ఇటు తెలుగులోను .. అటు తమిళంలోను రాశి ఖన్నా నుంచి రానున్న సినిమాలన్నీ చాలా కాలం క్రితం ఒప్పుకున్నవే. కొత్తగా ఆమె సైన్ చేసిన సినిమాలేవీ కనిపించడం లేదు. తెలుగులో



కొత్త కథానాయికల జోరు అంతకంతకూ పెరుగుతున్న ఈ సమయంలో రాశి ఖన్నా యాక్టివ్ గా లేకపోతే కష్టమే. పైగా ఆమె తెలుగు సినిమాలు చేస్తే తమిళ సినిమాలకి అక్కడ సినిమాలు చేస్తే ఇక్కడ గ్యాప్ ఇచ్చేస్తోంది. ఇది కెరియర్ ను ప్రమాదం పడదోసే అలవాటే. అందువలన రాశి ఖన్నా తన అమాయకత్వాన్ని పక్కన పెట్టకపోయినా అందాన్ని.. అదృష్టాన్ని నమ్ముకుని కూర్చోకుండా కాస్త లౌక్యాన్ని చూపకపోయినా కష్టమే!

## విజయ్ దేవరకొండ మరో పాన్ ఇండియా చిత్రం?



అర్జున్ రెడ్డి సక్సెస్ తో విజయ్ దేవరకొండ పాన్ ఇండియా లో పాపులర్ అయిన సంగతి తెలిసిందే. సినిమా ఒక్క తెలుగులోనే రిలీజ్ అయినా వివిధ భాషల్లో అర్జున్ రెడ్డి రీమేక్ అవ్వడం విజయ్ కి కలిసొచ్చింది. ఆ ఒక్క హిట్ బాలీవుడ్ అనూహ్యమైన గుర్తింపును తెచ్చి పెట్టింది. సరిగ్గా ఇదే ఇమేజ్ ని ఎన్ క్యాష్ చేసుకునేందుకు పూరి రంగంలోకి దిగి లైగర్ చిత్రాన్ని తెలుగు.హిందీ భాషల్లో తెరకెక్కిస్తున్నారు.అలా విజయ్ తొలి బాలీవుడ్ చిత్రంతో హిందీలో లాంచ్ అవుతున్నాడు. పూరికి బాలీవుడ్ లో కొద్దో గొప్ప ఇమేజ్ ఉంది. అమితాబచ్చన్ తో తెరకెక్కించిన భుడ్డా.. హొూగా తెరా బాప్ బిజినెస్ మెన్ లాంటి చిత్రాలతో పూరికి ఉత్తారిదిన ఓ ఇమేజ్ క్రియేట్ అయింది.యశ్ రాజ్ ఫిలింస్ ద్వారా సినిమా రిలీజ్ అవుతున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున థియేటర్లు దొరికే అవకాశం ఉంది. లైగర్ సక్సెస్ అయితే గనుక ఆ ప్రభావం విజయ్ తదుపరి చిత్రాలపై ఉంటుంది. ఈనేపథ్యంలో విజయ్ ప్లానింగ్ కూడా అన్ని రకాలుగా వేసుకుని ముందుకు కదులుతున్నట్లు తెలుస్తోంది.శివ నిర్వాణ దర్శకత్వంలో విజయ్ ఓ చిత్రం కమిట్ అయిన సంగతి తెలిసిందే. త్వరలోనే ఈసినిమా సెట్స్ కు వెళ్లనుంది. ఇందులో హీరోయిన్ గా బాలీవుడ్ భామ కియారా అద్వాణీని ఎంపిక చేసారు. తొలుత చిత్రాన్ని కేవలం తెలుగులోనే తెరకెక్కించాలని ప్లాన్ చేసినట్లు తెలిసింది. కానీ తాజాగా ఈ కాంబో పాన్ ఇంటియా కేటగిరిలోనే సినిమా తెరకెక్కించాలని భావిస్తున్నారుట.తెలుగుతో పాటు..ఏక కాలంలో హిందీలో కూడా తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నారు. మొత్తంగా చిత్రాన్ని పాన్ ఇండియా కేటగిరీలో రిలీజ్ చేస్తే బాగుంటుందని ద్వయం సన్నాహాకాల్లో ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే కియారాకి భారీగా పారితోషిక ఆఫర్ చేసి ప్రాజెక్ట్ లోకి దించినట్లు టాక్ వినిపిస్తోంది. అయితే శివ ఎంపిక చేసుకున్న స్క్రిప్ట్ ఎలాంటింది? అన్నది తెలియాల్సిన అంశం. గతంలో ఆయన లవ్ స్టోరీ బ్యాక్ చిత్రాలే తెరకెక్కించి సక్సెస్ లు అందుకున్నారు. టక్ జగదీష్ మినహా నిన్ను కోరి మజిలీ చిత్రా లు బ్లాక్ బస్టర్ అయిన సంగతి తెలిసిందే. ఆ నమ్మకంతోనే విజయ్ అవకాశం ఇచ్చాడు. ఇప్పుడా నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత విజయ్ పై ఉంది. అయితే పాన్ ఇండియా థాట్ అనేది విజయ్ ఐడియాగానే వినిపిస్తోంది. లైగర్ పై ఉన్న ధీమాతోనే ముందొస్తు ప్లాన్ లో భాగంగా గా శివని పాన్ ఇండియా ప్రాజెక్ట్ సిద్ధం చేస్తున్నాడని తెలుస్తోంది. శివ మార్క్ లవ్ స్టోరీ అనే ప్రచారం సాగుతోంది. లవ్ స్టోరీ అనేది యూనివర్శల్ కాబట్టి పాన్ ఇండియాకి కనెక్ట్ అయ్యేలా సబ్జె లో కొద్ది పాటి మార్పులు చేసి తెరకెక్కిస్తే అన్ని ప్రాంతాల ప్రేక్షకులు ఆదరిస్తారు అన్న నమ్మకంతో మూవ్ అవుతున్నారనే సంకేతాలు అందుతున్నాయి. మరి అసలు కథ ఏంటన్నది? కొద్ది రోజులు ఆగితేగాని తెలియదు. ఇటీవలే ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి. అతి త్వరలోనే సినిమా ప్రారంభం కానుంది.

## అజిత్ "వలిమై" డిజిటల్ ప్రీమియర్ గా వచ్చేది అప్పుడే!




అజిత్ కుమార్ హీరోగా నటించిన తాజా చిత్రం వలిమై. ఈ చిత్రం విడుదల అయ్యి పాజిటివ్ టాక్ ను సొంతం చేసుకుంది. తమిళ నాట ఈ చిత్రం సెన్సేషన్ క్రియేట్ చేస్తుంది. హెచ్. వినోద్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతాన్ని అందిస్తున్నారు. బోని కపూర్ నిర్మించిన ఈ చిత్రం త్వరలో డిజిటల్ ప్రీమియర్ గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం ను వచ్చే నెల మార్చ్ 25 వ తేదీన డిజిటల్ ప్రీమియర్ గా జీ ప్రేక్షకుల ముందుకు తీసుకు రానుంది. మిగతా బాషల్లో కూడా ఈ చిత్రం అందుబాటులో ఉండే అవకాశం ఉంది. భారీ ధరకు ఈ చిత్రాన్ని జీ కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. హుమ ఖురేషీ, కార్తికేయ లు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రం ఏ తరహా వసూళ్ళను రాబడుతుందో చూడాలి.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?

మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com